వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 06, జూన్ 2025 | 16 పేజీలు






# భావితరాల కోసం పచ్చదనం..

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలని సూచన...

ఇంచర్ల ఏకో పార్క్‌లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా అటవి శాఖ ఆధ్వర్యంలో ములుగు మండల కేంద్రంలోని ఇంచర్ల ఏకో పార్క్ లో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలిసి మొక్కలు నాటారు. ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

2లో

# వనమహోత్సవాన్ని విస్తృతంగా చేపట్టాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : వనమహోత్సవాన్ని విస్తృతంగా చేపట్టి నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు.




కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

16లో

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



16లో



# టార్గెట్ అగ్రనేతలే



ఒక్కొక్కరుగా నేలకొరుగుతున్న కేంద్ర కమిటీ సభ్యులు

ఉధృతమవుతున్న ఆపరేషన్ కగార్ నేషనల్ పార్క్ ఏరియా

ఎన్ కౌంటర్.. మావోయిస్టు అగ్రనేత సుధాకర్ (నార్ సింహచలం ) మృతి .. ధృవీకరించిన బస్తర్ ఐజి సుందర్ రాజ్

2లో

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : ఆపరేషన్ కగార్‌ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉధృతం చేసాయి. 2026 మార్చి 31 మావోయిస్టుల అంతమే లక్ష్యంగా చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అడుగుజాడల్లో భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయి. ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. గడిచిన ఎడాదిన్న కాలంలో జరిగిన ఎన్ కౌంటర్లలో సుమారు ఐదు వందల మంది వరకు మావోలను మట్టుపెట్టారు. వీరిలో ఏరియా కమిటీ స్థాయి నుండి డివిజన్ కమిటీ దండకారణ్య స్పెషల్ జోనల్ రాష్ట్ర కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారు..

# అగ్రనేతలే టార్గెట్

## ఒక్కొక్కరుగా నేలకొరుగుతున్న కేంద్ర కమిటీ సభ్యులు

## ఉధృతమవుతున్న ఆపరేషన్ కగార్

## నేషనల్ పార్క్ ఏరియా ఎన్ కౌంటర్ మావోయిస్టు

## అగ్రనేత సుధాకర్ (నార్ సింహచలం ) మృతి

## ధృవీకరించిన బస్తర్ ఐజి సుందర్ రాజ్

హుజూరాబాద్ (జమ్మికుంట ఆర్సీ), జూన్ 5 ( ప్రభాతవార్త )

ఆపరేషన్ కగార్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉధృతం చేసాయి.2026 మార్చి 31 మావోయిస్టుల అంతమే లక్షంగా చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అడుజాడల్లో భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయి.ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి.గడిచిన ఎడాదిన్న కాలంలో జరిగిన ఎన్ కౌంటర్లలో సుమారు ఐదు వందల మంది వరకు మావోలను మట్టుపెట్టారు.వీరిలో ఏరియా కమిటీ స్థాయి నుండి డివిజన్ కమిటీ దండకారణ్య స్పెషల్ జోనల్ రాష్ట్ర కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారు..

### టార్గెట్ అగ్రనేతలు

మావోయిస్టు ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉన్న అగ్రనేతలను కేంద్ర కమిటీ సభ్యులను టార్గెట్ చేస్తు ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతుంది.అగ్రనేతలను హతమార్చితే క్రింది స్థాయి కేడర్ నిస్తేజం అలుముకొని లొంగుబాట్లు అధికంగా ఉంటాయని కొందరు ప్రాణభయంలో ఉద్యమాన్ని వీడి స్వచ్ఛందంగా జన జీవనంలో కలుస్తారనేది కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానం లాగా కనిపిస్తుంది. గడిచిన ఐదు నెలల కాలంలో నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు చలపతి మనోజ్ సుధాకర్ తోపాటు మావోయిస్టు చీఫ్ నంబాల కేశవరావు మృతిచెందారు.దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక గుడ్డు మరికొందరు నేతలు ఉండటం గమనార్హం..తాజా గా నేషనల్ పార్క్ ఏరియాలో గురువారం జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు కేంద్రకమిటి సభ్యుడు టెంట్ లక్షీ ౖ నర సింహాచలం ఆలియాస్ సుధాకర్ ( 65) మృతిచెందారు. ఇతనిపై కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు సమాచారం.ఇతని స్వస్థలం ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రొగడవరం గ్రామం తండ్రి రామకృష్ణ నాయుడు.సుమారు మాడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో అనేక హోదాల్లో పనిచేసి కేంద్రకమిటీ సభ్యుడైయ్యాడు.ప్రస్తుతం ఉన్న కేంద్ర కమిటీ సభ్యుల్లో ఈ సీనియర్ నాయకుడిగా పనిచేస్తున్నాడు.సుధాకర్ ఎన్ కౌంటర్ పై బస్తర్ ఐజీ విడుదల చేసిన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. నేషనల్ పార్క్ ఏరియాలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు పాపారావుతోపాటు మరికొందరు సభ్యులు ఉన్నట్లు నిఘావర్గాలకు సమాచారం అందిందని ఈ క్రమంలో వారినే లక్షంగా చేసుకొని డిఆర్జీ ఎస్టీఎఫ్ కొబ్రా సంయుక్త బలగాలు నేషనల్ పార్క్ ఏరియాలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయని అన్నారు.మావోల స్థావరాన్ని గుర్తించిన భద్రతా బలగాలు వారిపై కాల్పులు జరిపారని ఈ కాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతిచెందాడని ఘటన ప్రాంతంలో మావోయిస్టు ఆయుధాలు ఇతర సామాగ్రి లభ్యంఅయ్యాయని తప్పించుకున్న మావోల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.కాగా ఈ ఎన్ కౌంటర్ పై బిన్న కథనాలు వినిపిస్తున్నాయి...? ఎదురుకాల్పులు జరిగితే కేంద్ర కమిటీ సభ్యుడు ఒక్కరే ఎలా చనిపొతారని ఆయనకు ఉన్న భద్రతా వలయంలో ఎవ్వరికీ ఎమి కాకుండా ఉంటుందా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి..

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

### -భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

బీర్‌పూర్-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో జరుగుతున్న భూభారతి సదస్సును జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. గురువారం బీర్పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష ్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాలలో రెవెన్యూ అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించామని భూభారతి సమస్యల ఆర్జీలు స్వీకరించామన్నారు. ఆయా సదస్సులో వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని భూ సమస్యలు ఉన్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సు కు హాజరై దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు



ప్రజల దరఖాస్తులను స్వీకరించి వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సదస్సులో హెల్ప్ డేస్ రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించి రైతులు భూ సమస్యల దరఖాస్తులను పరిశీలించారు.ఎమ్మార్వో సుజాత మాట్లాడుతూ రెండు రోజులుగా బీర్ పూర్, కోల్వాయి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన ఆర్జీలు స్వీకరించామని ప్రజలు భూ సమస్యలకు సంబంధించి ఆర్చీలు సమర్పించారని నర్సింహులపల్లి గ్రామంలో కూడా చాలా ఆర్జీలు వచ్చాయని దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, గిరి దావర్ రాహుల్, ధరణి ఆపరేటర్ అభిలాష్, జూనియర్ అసిస్టెంట్ సౌజన్య, శేఖర్, రికార్డు అసిస్టెంట్ ఎండి రఫీ ఉద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరసయ్య రెవెన్యూ సిబ్బంది మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెలు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం

### -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### -తిప్పాపూర్ లోని వేములవాడ రాజన్న గోశాల ను సందర్శించిన ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

ఇటీవల కొన్ని రాజన్న కోడేలు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు గురువారం తిప్పాపూర్ లోని రాజన్న గోశాల ను సందర్శించి కోడెల ఆరోగ్య పరిస్థితిపై పశు వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారుఅనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడెల మరణల విషయంలో వాకబ్ చేసి రాష్ట్రస్థాయి అధికారులను పంపించడం జరిగిందనీపశుసంవర్ధక శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో, సిబ్బందితో పాటు అన్ని విభాగాల అధికారులు గోవులను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారనీ అన్నారు సీజనల్ వ్యాధులు, వర్షా కాలం రావడంతో అందులో కొన్ని కోడెలకు లంపి స్కిన్ వ్యాధి వచ్చినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు చెప్పారనీ16 మంది



వైద్య సిబ్బంది కోడెలను పర్య వేక్షి స్తున్నారనీవైద్యధికారులు ఇచ్చిన సూచనలతో గోవులకు పచ్చి గడ్డి, ఇతర బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుందనీ అన్నారు కోడెల మృతి తనకు బాధ కలిగిందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. త్వరలో సువిశాల స్థలంలో గోశాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని, రాజన్న కోడెల మృతి పై రాజకీయాలు మానుకోవాలని అన్నారు ఆయన వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి తోపాటు ఆలయ అధికారులు ఉన్నారు.



# భావితరాల కోసం పచ్చదనం పెంచాలి

### పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలని సూచన...

### ఇంచర్ల ఏకో పార్క్ లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా అటవి శాఖ ఆధ్వర్యంలో ములుగు మండల కేంద్రంలోని ఇంచర్ల ఏకో పార్క్ లో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలసి మొక్కలు నాటారు.మొక్కలు నాటడం,పెంచడం జీవిత చర్యల్లో భాగం చేయాలి.దివాకర టి.ఎస్, ములుగు జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని అన్నారు. చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని, చెట్టు నీడ వెలకట్టలేనిదని, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టును నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని,శుభ కార్యక్రమాల్లో కేకులను కట్ చేసి హంగామా సృష్టించే బదులు మొక్కలు నాటాలని అన్నారు. చెట్లను పెంచడం నిరక్ష ్యం చేస్తే భవిష్యత్ లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయికి వస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని అన్నారు.భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ శంకర్, డిప్యూటీ ఎఫ్ ఆర్ ఓ శోభన్, ఎఫ్ ఎస్ ఓ రవీందర్, మమత, ఎఫ్ బి ఓ లు శ్యామ్ సుందర్, శ్యామ్ ప్రసాద్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుగురువారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూఅభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .పనులలో భాగంగా జి పి బిల్డింగ్స్ అంగన్వాడి బిల్డింగ్స్ స్కూల్ టాయిలెట్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మరియు సబ్ సెంటర్లు పనులపై వేగవంతంగా పనులు చేయాలని అధికారులతో ఆదేశించారు .జిల్లాలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని దానికి కేటాయించిన సమయాల్లో పూర్తిచేసి రోజువారిగా రిపోర్టు తయారు చేయాలని అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రఘువరన్ ఈ ఈ పి ఆర్ లక్ష్మణ్ రావు. పిడి హౌసింగ్ ప్రసాద్ ఎంపీడీవోలు ఎంపీలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## బాల్యమిత్రుని కూతురు వివాహ వేడుకలో పాల్గొన్న స్నేహితులు

రాయపర్తి ప్రభాతవార్త జూన్ 5

సంవత్సరాల బాల్య మిత్రుని కూతురు వివాహ వేడుకలో హాజరై స్నేహితులు నూతన దంపతులను ఆశీర్వదించి అంగరంగ వైభవంగా



జరుపుతూ వివరాల్లోకి వెళ్ళగా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన బాల్యమిత్రుడు గట్టు మల్లు కూతురు నందిని అజయ్ వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన స్నేహితులు ఈ కార్యక్రమంలో గూడ రాజిరెడ్డి లేత ఆకుల శ్రీనివాస్ రెడ్డి ఎండి అక్బర్ ముద్రబోయిన సుధాకర్ సంధి మహేందర్ రెడ్డి పెల్లి మహేందర్ రెడ్డి లేతకుల రవీంద్రనాథ్ రెడ్డి ఐత లక్ష్మణ్ సరికొండ రాజు వెన్నం రాజు చిక్కొండ రవీందర్ జంపాల మధు ఎండి హుస్సేన్ పొనుగోటి శ్రీనివాసరావు పిల్లి సోమేశ్వర్ మైనుద్దీన్ దోమల యాకయ్య మురళి ప్రేమలత రెడ్డి రాజేశ్వరి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి...

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..

**కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ అధికారులు**

ప్రభాతవార్త సుబేదారి :

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ క్యాంపు



కార్యాలయ ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులు మొక్కలు నాటి నీళ్లు పోశారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటి సంరక్షి ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా అధికారులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, లక్ష్మీ ్మ రమాకాంత్, చంద్రశేఖర్, రవీందర్ సింగ్, కలెక్టరేట్ పాలనాధికారి గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలం శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న..

**కలెక్టర్ ప్రావీణ్య కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ నాయక్**

ప్రభాతవార్త సుబేదారి:

గురువారం రోజు సాయంత్రం హనుమకొండ జేఎన్ఎస్ హ్యాండ్ బాగ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన వేసవికాలం ముగింపు శిక్షణ శిబిరంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గ్రంథాలయ చైర్మన్ అజిత్ ఖాన్ స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ నాయక్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని క్రీడాకారులు క్రీడా నైపుణ్యాలను పెంచుకొని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొని హనుమకొండ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు ఈ వేసవి కాలం ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన క్రీడాకారులకు వారి యొక్క తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థిని విద్యార్థులకు మానసిక శారీరక అల్లా దాన్ని ఇస్తాయని క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు అలవాడతాయని స్పోర్ట్స్ కోటాలో నైపుణ్యం ప్రదర్శించినట్లయితే జీవితంలో ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగ్గా ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు క్రీడాభిమానులు వివిధ క్రీడాంశాల యొక్క కోచ్ లు అసోసియేషన్ బాధ్యులు పాల్గొని ఈ ముగింపు కార్యక్రమాన్ని




## ఘనంగా హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జన్మదిన వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు**

ప్రభాతవార్త సుబేదారి:

గురువారం రోజు సాయంత్రం హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్



జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అజీజ్ ఖాన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ జరిపి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షులు మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి రడం శ్రీనివాస్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి సీనియర్ క్రీడాకారులు ముత్తయ్య పాల్గొన్నారు

## మెడికవర్ హాస్పిటల్ లో పర్యావరణ దినోత్సవ వేడుకలు

**మొక్కలు నాటిన సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్**

వరంగల్ కలెక్టరేట్ జూన్ 5 ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో, ప్రపంచ



పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మెడికవర్ హాస్పిటల్ వరంగల్ లో సూపర్డెంట్ డాక్టర్ వినోద్ ప్రముఖ వైద్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపర్డెంట్ మాట్లా డుతూ... "పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అన్నారు. ఆరోగ్యకరమైన సమాజానికి పచ్చదనం అవసరమని, ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్క నాటి దానిని సంరక్షి స్తే భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, డాక్టర్ షఫీ, డాక్టర్ కార్తిక్ రెడ్డి, డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ దీపక్, డాక్టర్ గిరిష్, డాక్టర్ అముతుల్ హఫ్సా, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సునీల్, డాక్టర్ ప్రదీప్ విట్టా, డాక్టర్ శ్రీజన్, డాక్టర్ ప్రసన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పరకాల జూన్ 5 (ప్రభాత వార్త)

పరకాల నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం లింగమడుగు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆరె సంక్షేమ సంఘం కమిటీ సభ్యులతో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ దాత దూకిరే హంసరావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అంతకుముందు డీజే, కోలాటాలతో ర్యాలీని నిర్వహించారు. శివాజీ మహారాజ్ తన పాలనలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించి, మరాఠా ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఒక ఆదర్శవంతమైన పాలకుడిగా, అసమానమైన వ్యూహకర్తగా చిరస్మరణీయుడు అని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో గొప్ప రాజులలో ఒకరు అని, ఆయన కేవలం యుద్ధతంత్రాలలోనే కాకుండా, పరిపాలనా విధానంలో కూడా గొప్ప సంస్కర్త అన్నారు. శివాజీ ప్రజల పాలకుడిగా వ్యవహరించాడు. పరకాల నియోజకవర్గం లో ఆరే సంక్షేమ భవనానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. వ్యక్తిగత విలాసాలకు దూరంగా ఉంటూ, ప్రజల శ్రేయస్సు కోసమే కృషి చేశారని, సరళమైన, సమర్థవంతమైన పాలన కొనసాగించాడు అన్నారు.

## నేరాలు-దారుణాలు

## బావిలో పడి మృతి

గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త



మండలంలోని ఉమ్మడి గుండెంగ గ్రామపంచాయతి పరిధిలోని గన్యచక్రుతండా శివారు తేజ్యాతండాకు చెందిన గుగులోతు స్రవంతి (16) వ్యవసాయబావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు మందలించిన విషయంలో మనస్తాపానికి గురై ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు.

## గూడూరువాసి గుంటూరులో మృతి

గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త

గూడూరుకు చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు ఏదుల ఆదినారాయణ అలియాస్ అయిలయ్య (52) ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో గురువారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఓ ప్రైవేటు ఎజెన్సీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్న క్రమంలో ఉద్యోగ రీత్యా గుంటూరుకు వెళ్లిన ఆదినారాయణ అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తెలిపారు. ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

## ప్లాస్టిక్ అంతం చేద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

### డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 5 :

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా స్థానిక ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని ప్లాస్టిక్ వాడకము తగ్గించడం, పునర్ వినియోగము, ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం మరియు ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణం పై దాని ప్రభావం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ విచ్చేసి మాట్లాడుతూ ప్లాస్టిక్ మహమ్మారిని యంత్రించు కోలేకపోతే భు, జల, వాయు అన్ని రకాల కాలుష్యాలు ఏర్పడి మానవ మనుగడకే పెను ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, కావున ప్రతి ఒక్కరూ ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ 80 మైక్రాల కన్నా తక్కువ మందంగల బ్యాగులను( కవర్స్ ను ) వాడొద్దని మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షి ంచి భావితరాలకు ఒక మంచి వాతావరణాన్ని అందించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజంగ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు స్వీకరించి ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ అంశంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఉద్యమకారిణి డాక్టర్ గిరిజారాణి, బిక్షపతి, అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, జి శ్రీనివాస్, ఎస్ సంజీవ ,అశోక్, ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేశవపురం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు

రాయపర్తి ప్రభాతవార్త జూన్ 5

రాయపర్తి మండల కేంద్రంలోని కేశపురం కొలంపల్లి గ్రామాలలో స్థానిక మండల్ రెవిన్యూ ఆఫీసర్ తహసిల్దార్ శ్రీనివాస్ రైతులకు భూతగాదాలు భూమిలో ఎలాంటి మార్పులు చేర్పులు ఉన్న భూభారత్ ద్వారా సవరించుకోవాలని గౌరవనీయులు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారంగా రాష్ట్రంలో మొత్తం అన్ని గ్రామాలలో భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది రైతులు ఎలాంటి సమస్యలు ఉన్నా మీ గ్రామంలో రెవెన్యూ అధికారులకు మీ సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాల్సిందిగా రైతులు ఎట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నారు.




# ఆరోపణలు కాదు.. ఆధారాలు ఉన్నాయి

**కాంగ్రెస్ నాయకులు సమాధానాలు చెప్పాలి**

**బిఆర్ఎస్ నాయకులు నారా రమేష్, నాగేశ్వరరావు డిమాండ్**

మల్హార్ రావు, జూన్ 5, ప్రభాతవార్త



మండలంలోని పెద్దతుండ్ల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నారా రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ విజయ నాగేశ్వరరావు, నార సమ్మయ్య మరియు కందుగుల రఘుపతి మాట్లాడుతూ కిషన్ రావుపల్లె నుండి భూపాలపల్లి రహదారి నిర్మాణం మే నెలలో ప్రారంభిస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులను అదే రోడ్డు నిర్మాణం గురించి ప్రశ్నిస్తే సన్నబియ్యం ఇచ్చాం , ధాన్యానికి బోనస్ తీసుకున్నారు అని మాట్లాడడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వ పథకాలను ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన డబ్బుతో మాత్రమే అమలు చేస్తారని అది తెలియని కాంగ్రెస్ నాయకులు తమ సొంత జేబులో నుండి ఇచ్చినట్లు భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ నాయకులు తీసుకున్న రైతు బంధు , ఉచిత విద్యుత్ మరియు ఇతర పథకాల గురించి మరచిపోయారా అని ప్రశ్నించారు. అదేవిధంగా మండలంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శాత్రాజుపల్లి గ్రామంలో 26 సర్వే నెంబర్లు తమ కుటుంబ సభ్యుల పేరు మీద అక్రమంగా పట్టాలు పొంది రైతుబంధు మరియు రుణమాఫీ అనుభవించిన సదరు నాయకుడు అసత్యపు ఆరోపణలు అనడం మానుకోవాలని అట్టి భూమికి సంబంధించిన పూర్తి వివరాలు ఆధారాలతో సహా తమ వద్ద ఉన్నాయని దమ్ముంటే చర్చకు రావాలని సవాలు విసిరారు. మండల అభివృద్ధి పెద్దతుండ్ల గ్రామ అభివృద్ధి మరియు వివిధ వంతెనలు, రహదారులు టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో పుట్ట మధు ఆధ్వర్యంలో మాత్రమే జరిగాయని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కిషన్ రావు పల్లె భూపాలపల్లి రహదారి నిర్మాణం చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జక్కుల లక్ష్మయ్య, తోట బాబు, బండారు సమ్మయ్య, బండారి శీను, బండరాజు, మంత్రి రాజబాబు, కందునూరు సాది, తోట రాజేందర్, యువకులు కొలిపాక రఘువరన్, సురేష్, రాజసమ్మయ్య, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎమ్మార్ ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి**

మల్హార్ రావు, జూన్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల (కాపురం) గ్రామాలలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో ఉపరితల బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ సంస్థ ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గని ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షి ంచాలని పిలుపునిచ్చారు. వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మొక్కలు ప్రకృతి సమతుల్యతను కాపాడతాయని, నాటిన మొక్కలను తప్పక సంరక్షి ంచాలన్నారు. ప్లాస్టిక్ భూతం నుంచి భూమిని పరిరక్షి ంచాలని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ రామ్ కుమార్, హెచ్ ఆర్ డి జి ఎం రమేష్ బాబు, రాయ భాస్కర్, అభిషేక్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజలు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

**తహసీల్దార్ రవికుమార్**

మల్హార్ రావు, జూన్ 5, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ రవికుమార్ కోరారు. గురువారం మండలంలోని చిన్న తుండ్ల మరియు శత్రాజ్ పల్లి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని ఈ సదస్సులలో చిన్న తుండ్ల గ్రామం నుండి 51 దరఖాస్తులు మరియు శత్రజ్ పల్లి గ్రామంలో నుండి 97 దరఖాస్తులు వచ్చాయని తాసిల్దార్ తెలిపారు. అదేవిధంగా నేడు ( శుక్రవారం) దుబ్బపేట, అన్సన్ పల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోగలరని ఆయన కోరారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పాల్గొన్న ఎంపీడీవో శ్రీనివాస్**

మల్హార్ రావు, జూన్ 5, ప్రభాతవార్త



మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గురువారం గ్రామ ప్రత్యేక అధికారి, (ఎంపీడీవో ) ఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు ఖాళీ ప్రదేశాలలో చెట్లను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో నానాటికి పెరుగుతున్న కాలుష్యం, ఉష్ణోగ్రతలను తగ్గించడానికి ఏకైక మార్గం చెట్లను పెంచడం అని, ప్రతి పౌరుడు బాధ్యతగా చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షి ంచాలని, ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ కూలీలకు పర్యావరణం మీద అవగాహన కల్పించి గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంచాల సతీష్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర సంతోష్ నాయక్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మెలకువలు పాటించి వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు

**-సీనియర్ శాస్త్రవేత్త డా.యన్ సంధ్యకిషోర్**

పర్వతగిరి, జూన్ 5, ప్రభాతవార్త



వ్యవసాయంలో మెలకువలను పాటించి సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డా. యన్. సంధ్యకిషోర్ అన్నారు. గురువారం పర్వతగిరి రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు తక్కువ యూరియా వాడటం వలన జరిగే లాభాలు, అధిక యూరియా వాడటం ద్వారా జరిగే నష్టాలను వివరించారు. రసాయన ఎరువుల వాడకం వలన భూసారం కోల్పోయి రోజు రోజుకు పంట దిగుబడి తగ్గిపోతుందన్నారు. విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. విక్రయాదారుల నుండి రశీదు సేకరించాలన్నారు. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనల మేరకు వ్యవసాయం సాగు చేయాలన్నారు. వాణిజ్య పంటలపైనే కాకుండా చిరు ధాన్యాల సాగు, పంట మార్పిడి విధానంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు వ్యవసాయ శాఖ సిబ్బంది, సిబ్బంది, శ్రీకాంత్, ఎన్జీవో నుండి మేనేజర్ ఇన్నారెడ్డి, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులలో ఆకస్మిక తనిఖీ



ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,

మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం పంపిణీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ క్రమంలో రేషన్ బియ్యం పంపిణీదారి వ్యవస్థలో అక్రమాలు జరగకుండా కట్టడి చేసేందుకు ములుగు జిల్లా యంత్రాంగం గురువారం రోజున (05.06.2025 ) ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామం, వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామం, గోవిందరావుపేట మండలంలో దుంపల్లిగూడెం గ్రామల్లో ఉన్న చౌకదారుల దుకాణాలను అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, జిల్లా పౌరసరఫరాల అధికారి సయ్యద్ ఫైసల్ హుస్సేని, డిప్యూటీ తాసిల్దార్, సివిల్ సప్లై అదికారులు తనిఖీ చేసినారు. ఈ క్రమంలో రేషన్ కార్డుదారులతో, మూడు నెలల బియ్యం పంపిణీలో ఏమైనా ఇబ్బందులు, సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా చౌకధార దుకాణం నిర్వాహకులకు, రేషన్ కార్డ్ దారులకు సూచించారు. మూడు నెలల బియ్యం ఒకేసారి రాష్ట్ర ప్రభుత్వం అందించడంతో రేషన్ కార్డుదారులు కూడా సంతోషం వ్యక్తం చేసారు. రేషన్ బియ్యం పొందడంలో ఎలాంటి సమస్యలు లేవని అధికారులకు లబ్ధిదారు తెలిపారు.

# పర్యావరణం పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత

## వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి నిర్మల గీతాంబా

*జూన్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

జూన్, 05 "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సైకిల్ ర్యాలీ ని వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్స్ బి.వి.నిర్మలా గీతాంబ, ఎ.పట్టాభి రామారావు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రధాన న్యాయమూర్తులు, అదనపు జిల్లా న్యాయమూర్తులు నారాయణ బాబు, బి.అపర్ణాదేవి, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే మరియు ఇతర న్యాయమూర్తులు, వరంగల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు సైక్లిస్ట్ తేజా రెడ్డి, కె.యం.సి.ఏ.జె.టీం (వావ్ వరంగల్) జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "పర్యావరణమును పరిరక్షి ంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఆరోగ్యకరమైన మరియు పచ్చని వాతావరణం మన భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. మొక్కలను కాపాడుకోవడంతో పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని పర్యావరణ కాలుష్యాన్ని కొంతైనా నిర్మూలించుకోగలము. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు అందరం కలిసి నడువాలని కోరారు. అలాగే, పర్యావరణ ప్రాముఖ్యత గురించి, ప్రజలకు అవగాహన పెంచాలని ప్రధాన న్యాయ మూర్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా పాల్గొన్న, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# హన్మకొండ వార్త

# సిసి రోడ్డు సైడ్ బర్మ్ లు కబ్జ

## అడ్డాలు చేసి అద్దెలకు !!

## సిఎస్ఐ రోడ్డు ఇరుకు !!

## అంబులెన్స్ కు దారి కరువు!

*(పరకాల ప్రభాత వార్త)*

అది నాలుగు రోడ్ల కూడలి. దానిని పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ అంటారు. ఈ సెంటర్ నుంచి తూర్పు వైపు రహదారిలో భూపాలపల్లి, హన్మకొండ బస్సులు వెళ్తుంటాయి. అలాగే పడమర వైపు రహదారిలో హుజరాబాద్, కరీంనగర్ వాహనాలు, బస్సులు వెళ్తాయి. దక్షి ణం వైపు రూటులో అంబాల, హన్మకొండ వాహనాలు, బస్సులు నడుస్తుంటాయి. ఈ కూడలి నుంచే పరకాల సిఎస్ఐ సిసి రోడ్డు పట్టణానికి ప్రధాన రహదారిగా మారింది. ఈ రోడ్డులోనే పరకాల సర్కారు దవాఖాన ఉంటుంది. అయితే ఈ ప్రధాన రహదారిలో సిసి రోడ్డు వేసిన కాంట్రాక్టర్ సైడు బర్మ్ ల్లో ఇరువైపులా మట్టి మొరం పోయాల్సి ఉండగా వేయలేదు. కాగా ముఖ్య వ్యాపార కేంద్రాలకు రహదారి నిత్యం రద్దీగా నెలకొంటుంది. ఆ రహదారిలో వ్యాపారదారులు సిసి రోడ్డు నుంచి దుకాణాల ముందు సిమెంట్ తో గచ్చు చేసుకుని వాటిని అడ్డాలుగా మార్చి అద్దెలకు ఇచ్చుకుంటున్నారు. దాంతో సిఎస్ఐ రోడ్డు ఇరుకుగా మారిపోయింది. ఒక్క వాహనం ఆగితే వెనుక వైపు వంద దాకా వివిధ రకాల వాహనాలు నిలిచిపోతాయి. అలాంటి సందర్భంలో ఆంబులెన్స్ లు వస్తే వాటికి దారి కరువైపోతుంటుంది. ఇంత తతంగం కొనసాగుతున్నా ఆ సెంటర్ లోని రహదారి మీద ఏ అధికారులు చొరవ చూపడం లేదు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. సిఎస్ఐ రహదారిలో చౌరస్తా సెంటర్ నుంచి మొదలుకొని సైడ్ బర్మ్ ల మీద చిరు వ్యాపార కొట్లే ఉంటాయి. వాటికి ఒక అడ్డాకు రూ.వేలలోనే అద్దె చెల్లించాల్సి ఉంటుంది. ఈ అడ్డాల అద్దెల వల్ల సిఎస్ఐ రోడ్డు ఇరుకుగా మారిపోయి సంవత్సరాలు అవుతున్న నివారణ చర్యలు శూన్యమని అంటున్నారు. ఈ సెంటర్ లోనే డ్రైనేజీలు మూసివేసి అడ్డాలు చేసుకోగా కొందరు ఆక్రమించే ప్రయత్నాలకు పూనుకున్నారు. కాగా పురపాలక సంఘం, పోలీసులు సిఎస్ఐ రూటులో ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతయినా ఉందని స్థానికులు కోరుతున్నారు. ముందు సైడు బర్మ్ లను, డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అలాంటి చర్యలు చేపడితే సమస్య సగం దాకా పరిష్కారం అవుతుందని ప్రజలు చెబుతున్నారు.



# పింగిళి ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

*ప్రభాత వార్త హనుమకొండ జూన్ 5 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండలో ఎన్ఎస్ఎస్ మరియు వృక్షశాస్త్ర విభాగంల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి చంద్రమోళి ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, 1972లో!! యునైటెడ్ నేషన్స్!!జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించుటకు ఏర్పాటు చేయబడిందని, 1973 లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నామన్నారు. పర్యావరణాన్ని మరియు ప్రపంచ పర్యావరణ వ్యవస్థను పరిరక్షి ంచడానికి!!ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవడం, పెరుగుతున్న పర్యావరణ సవాళ్లపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ లక్ష్యం. పర్యావరణానికి పారిశ్రామికరణ వల్ల, నదులు చెరువుల్లోకి పరిశ్రమల నుండి వస్తున్నటువంటి వ్యర్థాలను పంపడం ద్వారా పర్యావరణానికి హాని కలుగుతుంది. అడవుల నరికి వేయడం వల్ల పర్యావరణంలో అసమతుల్యం ఏర్పడి వాతావరణంలో కూడా అసాధారణమైన మార్పులు తద్వారా వాతావరణంలో వేడిమి అనేది ఎక్కువగా పెరుగుతుంది. దానివల్ల పెద్ద పెద్ద మంచుకొండలు కరిగి సముద్రాలు, నదులు పొంగడం జరుగుతుంది. దీన్ని నివారించుటకు మొక్కలు నాటాలి. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్!!ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం." ప్లాస్టిక్ నుండి పర్యావరణాన్ని కాపాడుకుని భావితరాలకి ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించా లన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జీ సుహాసిని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కవిత, వృక్ష శాఖాధిపతి డా. డి సునీత, అధ్యాపకులు మరియు కళాశాల భోధనా బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేశారు.



# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

*పరకాల జూన్ 5 (ప్రభాత వార్త)*

ఇందిరమ్మ ఇళ్లకు పరకాల శాసనసభ్యుడురేవూరి ప్రకాశ్ రెడ్డి భూమి పూజ చేశారు. గురువారం ఆత్మకూరు మండలం అక్కంపేట, పెద్దాపూర్, నీరుకుల్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలోఅయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని, లబ్ధిదారులు ఇంటి నిర్మాణ



పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని,ప్రభుత్వ నిబంధన మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చుని అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకతీయ ప్రభుత్వకళాశాల నందు పర్యావరణ పరిరక్షణ యువత భాగస్వామ్యం అనే అంశంపై కార్యక్రమం

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 5*

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ యువత భాగస్వామ్యం అనే అంశంపై కార్యక్రమనిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రజనీలత అధ్యక్షత వహించగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ సమన్వయం చేయగా, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ రజిని లత మాట్లాడుతూ ఈ సంవత్సరము పర్యావరణ పరిరక్షణ గాను "సే నో టు ప్లాస్టిక్ అనే నినాదం"తో పనిచేయాలని ప్లాస్టిక్ రహిత భారతదేశాన్ని ఏర్పాటు చేసుకోవడంలో యువత భాగస్వామ్యం క్రియాశీలకమైనదని తెలియజేశారు. పర్యావరణం, ప్లాస్టిక్ వాడకం వల్ల ,నీరు కలుషితం కావడం వల్ల, వాతావరణం వేడెక్కే పరిశ్రమల వల్ల పర్యావరణం దెబ్బతి ంటుందని ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంలో తన వంతు పాత్ర పోషించాలని తెలియజేశారు. కళాశాల ప్రాంగణంలో లైఫ్ సైన్స్ విభాగాలు జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కలు నాటడంలో, పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని ఇంటి చుట్టు ప్రక్కల వారిని, సమాజాన్ని ప్లాస్టిక్ వాడకుండా ఉండడంలో చైతన్య పరచాలని కోరారు .ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సంధ్యారాణి ,డాక్టర్ సీతారాం, డాక్టర్ ప్రసూన ,డాక్టర్ ఉమాదేవి డాక్టర్ బైరి శ్రీనివాస్ విద్యార్థులను చైతన్యవంతం చేశారు.



# ఎమ్మెల్యే ను కలిసిన మండల ఫర్టిలైజర్స్ డీలర్ అసోసియేషన్ నూతన కమిటీ

*పరకాల జూన్ 5( ప్రభాత వార్త)*

పరకాల మండల ఎరువుల పురుగుమందులు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు అరుణ ఫర్టిలైజర్స్ యజమాని గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యుడు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని హన్మకొండ లోని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నూతన కమిటీ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శి నవత బ్రదర్స్ శివాజీని కోశాధికారి , మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ... విత్తనాలు ఎరువులు పురుగు మందులు వ్యాపారులు నాణ్యమైన విత్తనాలు ఎరువులను రైతులకు అందించే విధంగా నాణ్యత ప్రమాణాలతో తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యేగా నా సహాయ సహకారాలు కమిటీకి అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# విత్తన కొనుగోలు రసీదులు భద్రపరచుకోండి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరిక.

నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** గురువారం జిల్లా కేంద్రంలోని లక్ష్మి ృ ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తనిఖీ చేశారు.ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను దుకాణాలలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు.ఈ సందర్భంగా విత్తన, ఎరువులు,పురుగు మందుల నిల్వలు,విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులు, లైసెన్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు.గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈపాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసు కున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు.పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి,ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని, దుకాణం నిర్వహణదారులకుసూచించారు.ఈ సందర్భంగా దుకాణంలో పత్తి విత్తనాలు కొనుగోలుకు వచ్చిన రైతును ఎన్ని సంవత్సరాల నుండి ఈ షాపులో విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు,విత్తనాల నాణ్యత ఏవిధంగా ఉంది,రసీదు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకొన్నారు.విత్తన కొనుగోలు రసీదులు జాగ్రత్తగా పొందుపరచుకోవాలని రైతులకు చెప్పారు.ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్,సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పంటల నమోదులో అధికారుల నిరక్ష్యం

అవగాహన లేని రైతులు

క్రాప్ డేటా లేకపోవడంతో సీసీఐ కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు

**ములుగు, జూన్ 3, ప్రభాతవార్త :** రైతులు వేసిన పంటలను నమోదు చేసుకోవడంలో సంబంధిత అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రాప్ డేటా లేకపోవడంతో సీసీఐ కొనుగోలులో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్రాప్ డేటా ఎంట్రీ లేని కారణంగా రైతులు తమ పంటలను దళారులకు అమ్మడంతో నష్టపోతున్నారు. ములుగు జిల్లా లో మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్, తాడువాయి మండలాలలో గత సంవత్సరం పంటల నమోదు ప్రక్రియ సక్రమంగా జరగలేదు. దీనితో రైతులు తమ పండించిన ప్రతి పంట సీసీఐఎల్ విక్రయించేందుకు డేటా ఎంట్రీ లేకపోవడంతో ఇబ్బందుల పాలయ్యారు. ఈ విషయం పై స్పందించిన వ్యవసాయ అధికారులు ములుగు మండలానికి 891, వెంకటాపూర్ మండలానికి 523, తాడువాయి మండలానికి 100, టి ఆర్ లు ఇష్యూ చేసి రైతులు పండించిన పత్తిని అమ్ముకునేందుకు చర్యలు తీసుకున్నారు. రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో పత్తి సాగు చేయడంలో ఇప్పటికే నిమగ్నమయ్యారు. దుక్కులు పొతం చేసుకుని కొంతమంది విత్తనాలు సైతం విత్తుతున్నారు. తాము వేసిన పంటలను వ్యవసాయ అధికారులకు వివరాలందించి నమోదు చేసుకోవాల్సిన రైతులు అవగాహన లేకపోవడంతో నష్టాల పాలవుతున్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల్లోని వ్యవసాయ అధికారులు ఏఈఓ ల ద్వారా రైతులు వేసిన పంటల వివరాలను సేకరించి నమోదు చేయాల్సిన బాధ్యత ఉంటుంది. గత రెండు సీజన్లలో జిల్లాలో క్రాప్ డేటా నమోదు సక్రమంగా జరగకపోవడంతో రైతులు తాము పండించిన పత్తి, మొక్కజొన్నను సీసీఐ ద్వారా అమ్ముకునే సమయంలో ఇబ్బందుల పాలయ్యారు. కొంతమంది రైతులు విధి లేని పరిస్థితుల్లో పత్తిని దళారులకు విక్రయించిన నష్టపోయారు. గత రెండేళ్ల క్రితం ములుగు మండలం లోని రామచంద్రాపూర్, కొడిశలకుంట, శ్రీనగర్, భూపాల్ నగర్, అబ్బాపూర్, జాకారం తదితర గ్రామాలలో రైతులు పత్తి, మొక్కజొన్న ఎక్కువగా సాగు చేశారు. అప్పట్లో సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా మొక్కజొన్న విక్రయించే రైతులకు పంటల నమోదులో వివరాలు లేవనే కారణంగా కొనుగోలు జాప్యం జరిగాయి. ప్రతి మండలంలోని కొన్ని క్లస్టర్లకు క్లస్టర్ కు ఒక ఏఈఓ లను ప్రభుత్వం నియమించింది. ఆయా క్లస్టర్ల పరిధిలో సాగు చేసే పంటల వివరాలను నమోదు చేసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. అయితే కొంతమంది వ్యవసాయ అధికారులు, ఏఈఓ నిరక్ష ్యం కారణంగా రైతులకు పంటలు నమోదు ప్రక్రియ గురించి రైతులకు అవగాహన లేకపోవడంతో నష్టాలకు గురవుతున్నారు. రైతుల సంక్షేమం దృష్ట్యా సంబంధిత అధికారులు ఆయా గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, అలాగే పంటల వివరాలను సేకరించి నమోదు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## రిపోర్టర్ భూక్యా సునీల్ హఠాన్మరణం.

కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం.

**ములుగు జిల్లా బ్యూరో,ప్రభాత వార్త** ప్రజల సమస్యల పరిస్కారంలో కలం కదిలించి సిరా చుక్కతో ప్రభుత్వానికి చేరవేసే సీనియర్ జర్నలిస్ట్ భూక్య సునీల్ మరణం చాలా బాధాకరం అన్నారు బిజెపి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం.ములుగు మండలం కోడిశాలకుంట గ్రామానికి చెందిన భూక్య సునీల్ నాయక్ హఠాత్తు మరణం సంభవించడంతో వారి కుటుంబానికి పరామర్శించి సానుభూతి తెలిపారు. భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా నాయకులు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపం వ్యక్తం చేసారు.భూక్య సునీల్ నాయక్ ప్రజల సమస్యల ను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్ళేవాడ ని ఆయన అకాల మరణం మమ్ముల ఎంతో కలిచివేసిందని అన్నారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మళ్లీ మునపటి లాగా అందరిలో కలిసి తిరుగుతూ ఇలా అనుకోకుండా మరణించడం బాధాకరమనిఅన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన జర్నలిస్టుకి 50 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందించాలని అన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి భరోసా ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ,ఎస్టి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు భూక్య జవహర్లాల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి ,జిల్లా అధికార ప్రతినిధి దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇమ్మడి రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నత్త నడకన రాళ్ళవాగు బ్రిడ్జి పనులు



**ములుగు, జూన్ 5, ప్రభాతవార్త :** ములుగు మండలం బండారుపల్లి సమీపంలోని రాళ్లవాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. పనులు అనుకున్న సమయంలో పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్నప్పటికీ ఇంతవరకు పనులు పూర్తికాక పోవడం పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలనే లక్ష ్యంతో అధికారులు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. గత రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా రాళ్ళవాగు పై ఉన్న బ్రిడ్జి కూలిపోయింది. దీనితో మంత్రి సీతక్క బ్రిడ్జి నిర్మాణానికి సుమారు 2 కోట్ల రూపాయలు మంజూరు చేయించింది. బ్రిడ్జి పనులకు టెండర్ కు పిలువగా టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో అలసత్వం ప్రదర్శించారు. మొదట టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేయలేనని చేతులెత్తి వేయడంతో, తిరిగి రెండవ కాంట్రాక్టర్కు టెండర్ పనులు అప్పగించి అగ్రిమెంట్ చేసుకోవడంతో పనులు మొదలుపెట్టారు. పనులు మొదలుపెట్టి సుమారు నాలుగు నెలలు గడిచినప్పటికీ, పనులు పూర్తి కావడం లేదు. ప్రస్తుతం బ్రిడ్జి పనులు స్లాబ్ లెవల్కు వచ్చి స్లాబ్ వేసేందుకు, పనులు జరుగుతున్నాయి. ఇప్పటికైనా కాంట్రాక్టర్స్ స్పందించి పనులు వేగ వంతంగా చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# ములుగు వార్త

## యోగాతోనే ఆరోగ్యం..

జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాత వార్త** ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమాలలో పాల్గొని ఆరోగ్యవంతులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా ఉండటమే కాకుండా పలు రకాల వ్యాధుల బారిన పడకుండా యోగ దోదపడుతుందని అన్నారు. 25 రోజుల పాటు జరిగే యోగా అవగాహన కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనడమే కాకుండా పిల్లలు నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ యోగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్) యోగ ఇన్స్పక్టర్ శివ కృష్ణ, హరిత లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో పర్యావరణానికి పెను ముప్పు

..నాగుల.గోపాలరావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగాకుటుంబ సంక్షేమ మిషన్ డైరెక్టర్ ఎన్ హెచ్ ఎం కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు,ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. గోపాలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఉద్దేశించి జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగమై పర్యావరణానికి పెను ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో పర్యావరణం కలుషితం అవుతుందన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించండి నినాదంతో, కృతనిశ్చయంతో పనిచేయాలని, వివాహాలు, పుట్టినరోజు వంటి వేడుకలు, ఇతర కార్యక్రమాలలో ప్లాస్టిక్ గ్లాసులను ప్లాస్టిక్ ప్లేట్లను వాడకూడదని, వాటి వాడకం వలన పర్యావరణానికి తీవ్ర ముప్పువాటిల్లుతున్న వైనంపై వివరించారు. ప్రతి ఒక్కరువాహనాలలో రెండు గుడ్డ సంచులను నిల్వ పంచుకోవాలని,మార్కెట్ కి వెళ్ళినప్పుడు కూరగాయలను తీసుకు వచ్చేటప్పుడు ఇంటి వద్ద నుండే తీసుకెళ్లిన సంచులను ఉపయోగించాలని తెలిపారు.ఇంటిలోని చెత్తను ప్లాస్టిక్ కవర్లో వేసి చెత్తతో పాటు కుండిలో వేయకూడదని ,అలా వేస్తే ఆ చెత్త తో పాటు ప్లాస్టిక్ సంచులను కూడా ఆవులు,గేదెలు, మేకలు తిని అనేకసార్లు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టడిన సందర్భాలు ఉన్నాయని, ప్రాణాలను కోల్పోయే అవకాశాలు కూడా ఉన్నాయని వివరించారు.ర్యాలీ తర్వాత డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. శ్రీకాంత్, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. నాగ అన్వేష్, డి పి హెచ్ ఎన్ శకుంతల, కోఆర్డినేటర్ భూపాల్ రెడ్డి, ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, పిహెచ్ఎన్ శోభ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్స్,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, డిఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకారంగా ఎక్కెల 163వ జాతీయ రహదారి

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల రక్షణ కోసం రోడ్డు మరమ్మత్తులు.
రోడ్డు మరమ్మత్తులు ప్రమాదాలకు కారణం.
ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ.సిఐ అనుముల శ్రీనివాస్.ఎస్సై తాజుద్దీన్.





**ఏటూరునాగారం రూరల్,జూన్ 05, ప్రభాత వార్త** : మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపురం, ఎక్కెల అటాచ్ 163వ జాతీయ రహదారి రోడ్డు ప్రమాద కారంగా మారింది. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నవి.ఇట్టి సమస్య పరిష్కారం చేయడం కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు గురువారం స్థానిక ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారు మాట్లాడుతూ, మన సమాజంలో రహదారులు అనేవి ప్రధాన రవాణా మార్గాలు వీటి ద్వారా ప్రజలు, వస్తువులు ఒక చోటినుంచి మరొక చోటికి సురకితంగా ప్రయాణిస్తారు. అయితే, రోడ్లు దెబ్బతినడం సహజం వాటికి మరమ్మత్తులు అవసరం అవుతాయి. కానీ ఈ రోడ్డు మరమ్మత్తులు సక్రమంగా చేయకపోతే, అవే ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయి.మరమ్మత్తుల వల్ల ప్రమాదాలు కలిగే పరిస్థితులు :హెచ్చరికల లోపం.రోడ్డు పునరుద్ధరణ జరుగుతున్నప్పుడు 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్ ' వంటి బోర్డులు లేకపోతే వాహనదారులు గుర్తించలేరు. అవతలి మార్గం తెలియకపోవడం మార్గం మూసివేయడం వల్ల వాహనదారులు తప్పుదారి ఎంచుకుని ప్రమాదాంలో పడుతారు. రాత్రివేళల్లో తగిన వెలుతురు లేక పోవడం చీకటిలో గుంతలు, తవ్వకాలూ కనిపించక ప్రమాదాలు సంభవిస్తాయి.తాత్కాలికంగా చెడు పనితనంతో చేసిన మరమ్మత్తులుఅసమానమైన ఉపరితలాలు వాహనాలు అదుపు తప్పేలా చేస్తాయి.నివారణ చర్యలు :హెచ్చరిక బోర్డులు !! కంకాలు ఏర్పాటు చేయాలి.ప్రతి మరమ్మత్తు ప్రాంతంలో స్పష్టమైన సూచనలు ఉండాలి.చక్కటి లైటింగ్ ఏర్పాటు చేయాలిరాత్రివేళల్లో రహదారి కనిపించేలా తాత్కాలిక దీపాలు వేసే ఏర్పాటు చేయాలి. ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలి.రోడ్డు పనులు ఎక్కడ జరుగుతున్నాయి, దారి మళ్లింపు ఎక్కడ ఉందో ప్రజలకు తెలియజేయాలి. త్వరితంగా పనులు పూర్తిచేయాలి.రహదారులు ఎక్కువ రోజులు మూసివేయకుండానే పనులు పూర్తిచేయాలి. సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ: ఇంజినీర్లు, అధికారులు పనులను నాణ్యతతో, భద్రతతో నిర్వహించాలి.రోడ్డు మరమ్మత్తులు అవసరం అయినప్పటికీ, అవి జాగ్రత్తగా, సమయపాలనతో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని చేయాలి. చిన్న తప్పిదం ఒక పెద్ద ప్రమాదాన్ని తెచ్చిపెడుతుంది. అందుకే "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అన్నారురోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన ప్రధాన చర్యలు :ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.స్పీడ్ లిమిట్‌ను పాటించడం.ట్రాఫిక్ సిగ్నల్స్‌కు గౌరవించడం. ఓవర్‌టేకింగ్ సమయంలో జాగ్రత్తలు పాటించడం. మద్యం సేవించి వాహనం నడపకూడదు. మద్యం సేవించిన తరువాత డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం. ఇది కఠినంగా నిషేధించాలి. సురక్షి తంగా వాహనాలను నడపడం. హెల్మెట్, సీట్ బెల్ట్ వాడటం..మొబైల్ ఫోన్ వాడకుండా డ్రైవింగ్ చేయడం.వాహనంలో మితిమీరిన స్పీడ్‌కు దూరంగా ఉండటం. వాహనాల పరిశీలన :బ్రేకులు, లైట్లు, టైర్లు, సిగ్నల్స్ తదితరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అన్నది తరచూ పరిశీలించాలి.రోడ్డు పరిస్థితులపై అవగాహమరమ్మతులు జరుగుతున్న ప్రాంతాల్లో ముందుగానే హెచ్చరికలు ఏర్పాటు చేయాలి. మచ్చలేని, సరిగ్గా కనిపించే రోడ్డు మార్కింగ్‌లు ఉంచాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి స్కూల్‌లు, కాలేజీలు, డ్రైవింగ్ స్కూల్‌లలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.రోడ్డు భద్రతపై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి.పోలీసుల పటిష్ట తనిఖీలు :స్పీడ్ గనర్లు, సీసీ కెమెరాలు వినియోగించడం. నియమాలు అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం. అత్యవసర సేవలు మెరుగు పరచడం. ప్రమాదం జరిగినప్పుడు వెంటనే సహాయం అందేలా 108, పోలీస్ మొదలైన నెంబర్లను అందుబాటులో ఉంచాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేయాలి

: గిరిజనుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి
బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి సురేందర్

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం** : ప్రభుత్వం గిరిజన సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ పాలకమండలి సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ అన్నారు స్థానిక బిఆర్ ఫంక్షన్ హాల్ లో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం ఆధ్వర్యంలో గురువారంఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా లో గిరిజనులు అధికంగాఉన్నారని ,జిల్ల లో గిరిజనుల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నవి, గిరిజన సంక్షేమ కోసంఏర్పాటు చేసిన ఐటిడిఏ కార్యాలయం ద్వారా గిరిజన సంక్షేమం గిరిజనులకు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .ప్రభుత్వం ఏర్పాటు చెసి 15 నెలల గడిచిన నెటికీ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేయడం లో నిరక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు ఐటిడిఏ లో సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అమలు చేయడం లేదని ,29 శాఖాలో రిజర్వేషన్ అమలు చేయడం లో విఫలం అయ్యారని ఆరోపించారు .పక్క రాష్ట్రం గిరిజన సంక్షేమ కోసం చట్టాలు చేస్తూ అబివృద్ధి లో ముందుకు పోతుంటే మన రాష్ట్రం లో గిరిజన ప్రజలను నిరక్ష్యం చేస్తు ప్రభుత్వం గిరిజన ప్రజల మీద సవితి తల్లి ప్రేమ కనబరుస్తుందన్నారు . గిరిజన సంక్షేమం అబివృద్ధి హక్కుల సాధన కోసం బారతీయ జనత పార్టీ నాయకత్వం లో గిరిజన మోర్చ ఆధ్వర్యం లో ముందుండి గిరిజన ప్రజల సమస్యలు పరిష్కార కోసం అవసరమైతే ఉద్యమాలు చేపట్టి సమస్యలను పరిష్కరించుకుంటామని హెచ్చరించారుఈ సమావేశం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు బలరామ్ ,కార్యదర్శి రవీంద్రా చారి , జి స్వరూప మహిళ రాష్ట్ర మహ లక్ష్మి గంగా, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినుకొల్లుచక్రవర్తి, ఎల్లయ్య ద్మర్గ శ్రవణ్, , సత్యం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతిభ కనబరిచిన పసర విద్యార్థికి ఆర్థిక సహాయం



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, విద్యార్థినికి గురువారం నాడు పసర జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదువుకొని( 555) మార్కులు తెచ్చుకున్న నిరుపేద విద్యార్థి బెజ్జర బోయిన స్రవంతికి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్ ముందుగా ప్రకటించిన విధంగా (10116)/ రూపాయల పదివేల నూటపద హారు రూపాయల నగదు బహుమతిని అందించారు. బహుమతిని పొందిన స్రవంతి మాట్లాడుతూ, కాట్రగడ్డ. సతీష్ కుమార్ వివిధ సందర్భాలలో పాఠశాలను సందర్శిస్తూ... బాగా చదవాలని మమ్మల్ని ప్రోత్సహించాడని ఎక్కువ మార్కులు వచ్చిన వాళ్ళకి పదివేల రూపాయలు ఇస్తానని ముందుగానే ప్రకటించాడని దాన్ని అందుకోవడం కోసం నేను కష్టపడి చదివానని అదేవిధంగా మాకు ..పరీక్షలు బాగా రాయడం కోసం విలువైన స్టడీ మెటీరియల్ ని పరీక్షలకు ముందే అందజేశారని వారి మేలును మేము ఎప్పుడు మరువమని భవిష్యత్తులో నేను మంచిగా చదువుకొని వారు సంతోషించే .. స్థాయికి ఎదుగుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాస్ . ఓస ప్రధాన కార్యదర్శి బొబ్బ క్రాంతి కుమార్,సభ్యులు సూడి శ్రీనివాస రెడ్డి,గొల్యాలనర్సి రెడ్డి, ఏనుగురవీందర్ రెడ్డి, శ్రీ కర్ర సాంబశివ రెడ్డి ,ఉపాధ్యాయులు రవికుల శేఖర్,కే.సమేశ్వరరావు కే జ్యోతి కే.సమ్మయ్య కె.జయశ్రీ .ఎం హేమలత హాజీనూరాణిడి.రాజయ్య, కే.చంద్రారెడ్డి, శారద, లక్ష్మి, నరేందర్, వెంకటేశ్వర్లు రామరాజు ఝాన్సీ పాల్గొన్నారు




## కాలుష్యాన్ని తగ్గిద్దాం పచ్చదనాన్ని పెంచుదాం

.ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన.
ఏటూరునాగారం రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్.



**ఏటూరునాగారం,జూన్ 05, ప్రభాత వార్త** : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, గురువారం మేడారం అడవుల్లో అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పర్యావరణ పరిరక్షణ అంటే సహజ వనరులను రక్షించడం మరియు, కాలుష్యాన్ని నివారించడం ఇది వాతావరణ మార్పు ఆవాస విధ్వంసం జీవన వైవిధ్యమని, నష్టం వంటి సమస్యలను ఎదుర్కోవడానికి ఆరోగ్యకరమైన జీవనం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, సహజ వానరులను సముచితంగా ఉపయోగించుకోవాలని, పర్యావరణ పరిరక్షణ మన అందరి కర్తవ్యం మనం పర్యావరణాన్ని కాపాడకపోతే, మనం మన ఆరోగ్యాన్ని జీవన ప్రమాదంలోకి, నెట్టివేస్తున్నట్టని కాబట్టి, మనం పర్యావరణాన్ని కాపాడటానికి మన వంతు కృషి చేయాలని అన్నారు.

## ఘనంగా పసరలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం.



*గోవిందరావుపేట ప్రభాతవార్త*

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పసర గ్రామ పంచాయతీ పరిధిలోని గురువారం నిర్వహిం చారు. పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ శ్వేత, రాంపూర్ మినీ ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం సరిత,ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో ,పద్మ, సరిత, భాగ్య, అంగనవాడీ కార్యకర్తలతో కలిసి పర్యా వరణ దినోత్సవాన్ని జరిపారు. జూనియర్ అసిస్టెంట్ శ్వేత ఆధ్వర్యంలో పసర 9వ వార్డు ఊరగుంట సమీపంలో మొక్కలు నాటే కా ర్యక్రమాన్ని నిర్వహించారు. పసర రాంపూర్ లో ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం సరిత, ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.పసర అంగన్వాడి కార్యకర్తలు అంగనవాడీ కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ అంజుమ్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మోతిలాల్, రాంపూర్ ఆశా వర్కర్లు వాసవి,మాధవి, సరిత, అంగనవాడీ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, నూకల కృష్ణ, గరుగు అయిలయ్య, సీతయ్య, రవి, మహేష్, తిక్క రవి,రాజయ్య, సారమ్మ,కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష.

**మంగపేట జూన్5, ప్రభాతవార్త.** మంగపేట మండల పరిధిలో రానున్న వర్ష కాలములో వరద ముంపు ప్రాంతాలలో వరదకు ముందు, వరద తరువాత తీసుకోవలసిన చర్యలలో భాగంగా గురువారం ఉదయం మంగపేట మండల ప్రత్యేక అధికారి అయిన శ్రీ సిధార్థ రెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ మంగపేట కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశమునకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. భద్రు,మండల పంచాయతీ అధికారి ఆఫ్ ఏ సీ సాదుల ప్రభాకర్ మంగపేట (ట్రైని) శ్రీకాంత్ పీ ఆర్ ఏ ఇ నీహిత్, ఏ ఈ,వలీం ఇరిగేషన్, ఏ. ఇ. పిడిహౌసింగ్ మంగపేట మండల పంచాయతీ కార్యదర్శులు, గ్రామానికి యిద్దరూ చొప్పున వాలంటీర్లు, గ్రామ వీ.ఓ లు, సీసీలు హాజరు అయినారు.ఈ సమావేశం నందు మంగపేట మండల పరిధిలో రానున్న వర్ష కాలములో వరద ముంపు ప్రాంతాలలో వరదకు ముందు వరద తరువాత తీసుకోవలసిన చర్యలలో భాగంగా గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తూ యిద్దరూ చొప్పునఎం పీ డబ్ల్యూ వాలంటీర్ లను నియమించడం జరిగింది.నేటి నుండి వర్ష కాలం పూర్తి అయ్యేవరకు 24 గంటలు ఈ కమిటీలు పనిచేసే విధముగా ఉత్తర్వులు జారిచేయడం జరిగినది అధికారులు నియమిస్తూ రిహాబిలేష్ సెంటర్లను ఏర్పాట్లు, సౌకర్యాలు వంటి అంశాలపై వరద ముంపు ప్రాంతాలలో తీసుకొనవల్సిన జాగ్రత్త లు మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయిన వారు ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి ఇండ్లు కట్టుకోవాల్సి ఉంటుంది అని ఆయన తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

### బైక్ ర్యాలీ నిర్వహించిన ఫారెస్ట్ అధికారులు ఇంచర్ల

### ఎకో పార్కులో మొక్కలు నాటిన అధికారులు

*ములుగు, జూన్ 5, ప్రభాతవార్త :*




అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఫారెస్ట్ అధికారి ఆదేశం మేరకు ములుగు ఫారెస్ట్ రేంజ్ పరిధిలో రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని, అడవులను సంరక్షించాలి అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇంచర్ల ఎకో పార్క్ లో జిల్లా కలెక్టర్, అటవీ శాఖ సిబ్బంది, జనవిజ్ఞాన వేదిక వారు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలిపారు. అడవులను సంరక్షించాలని, అడవులను నరకకుండా కాపాడాల్సిన బాధ్యత అటవీశాఖ అధికారులపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.

## రెవెన్యూ సదస్సులను పరిశీలించిన

### - జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



*చిన్నగూడూరు,జూన్5,ప్రభాతవార్త:*

మండలంలోని జయ్యారం గ్రామంలో జరుగుతున్న గ్రామరెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం-2025 అని ఈ చట్టం ద్వారా సామాన్య ప్రజల, రైతులకు భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ సదస్సులో ధరకాస్తులు చేసుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులకు హాజరై లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ధరఖాస్తు ఫారాలను ముందుగా అందించాలని వివరించారు. ఈ అవగాహన సదస్సులో కలెక్టర్ వెంట మండల తహశీల్దారు మహబూబ్‌అలీ అన్నారు. ప్రభుత్వ అధికారులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అధికారులు అంకితభావంతో పనిచేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

*జనగామ టౌన్, జూన్ 5 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం అందించాలని సంకల్పాన్ని నెరవేర్చేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ఆదేశించారు. గురువారం సన్నబియ్యం పంపిణీపై అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ జనగామ పట్టణంలోని నిత్యవసర దుకాణాలను సందర్శించి పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ మూడునెలల సన్న బియ్యం జూన్ నెలలోనే సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున అధికారులు సన్నబియ్యం పంపిణీలో జాప్యం చేయరాదని వేగవంతం చేయాలన్నారు. అలాగేమండల స్టాక్ పాయింట్లను కూడా సందర్శించి రిజిస్టర్‌లను పరిశీలించారు. సన్నబియ్యం పంపిణీలో జాప్యంతగదని వేగవంతంగా చేపట్టాలన్నారు.

## గో సంరక్షణ చట్టాలు అమలు చేసి గోవులను రక్షించాలి

### -వీహెచ్‌పీ ఆధ్వర్యంలో

### కలెక్టరేట్ ముందు నిరసన

*జనగామ టౌన్, జూన్ 5 ప్రభాతవార్త:*



గోవులను గోవంశాలను రక్షించడం మనందరి భాధ్యత అని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి డా.మోహనకృష్ణ భార్గవ అన్నారు. గురువారం విశ్వాహిందూ పరిషత్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ గోవు సకల దేవతా స్వరూపమని, గోవంశాన్ని రక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విచ్చలవిడిగా గోవులు, ఎద్దులు, దూడలను అక్రమంగా రవాణా చేస్తూ కభేళాలకు తరలించి వధిస్తున్నారని, కొన్ని ప్రాంతాల్లో గోవుల రక్తంఏరులై పారుతున్నప్పటి ప్రభుత్వం గోసంరక్షణ చట్టాలను అమలు చేయడంలేదని, గోరక్షకులపై నిరంతరం దాడులు జరుగుతున్నప్పటికీ పోలీస్ యంత్రాంగం సైతం నిమ్మకు నీరెత్తనట్లుగా చూసిచూడనట్లుగా వదిలేస్తున్నారన్నారు. గోవులు హిందువులకే కాదు యావత్ సమాజానికి అవసరం అని వ్యవసాయ ఆధారితంగా, పాడిపశువుల ఆధారితంగా జీవించే మనందరం పాలిచ్చే గోవులను, పాడి పశువులను, దూడలను అతి కిరాతకంగా వధిస్తుంటే స్పందించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి గోవంశ రక్షణా చట్టాలను అమలు చేయాలని, జనగామ జిల్లాలో గోశాల ఏర్పాటు చేయాలని, గోరక్షణా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని, గోవులు పశువుల అక్రమ రవాణా అరికట్టే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని పదకొండు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో సమర్పించారు. కలెక్టర్ అందుబాటులో లేనందున కార్యాలయంలోని సూపరింటెండెంట్ కి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, దుర్గావాహిని, భజరంగ్ దళ్ సభ్యులు పాశం శ్రీశైలం, అంబటి బాలరాజు, చిలువేరు హర్షవర్ధన్, జాన్సీ, బచ్చు బాలనారాయణ, కుందారపు బైరునాథ్, చిక్కుడు నగేష్, సుంచు శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, వేణుగోపాల్ రెడ్డి, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### -ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గురువారం జాఫర్‌గడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే మహిళలకు బ్యాంకు లింకేజీ క్రింద నాలుగు కోట్ల 86లక్షల 40వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికి నిలువ నీడను కల్పించాలని గొప్పఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లపథకం ప్రవేశపెట్టిందన్నారు. దశలవారీగా లబ్ధిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు. అలాగే జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ క్రింద గ్రామీణ వికాస్‌బ్యాంక్ అందించిన బ్యాంకు లింకేజీని మహిళలు వివిధ వ్యాపార రంగాలలో పెట్టుబడులు పెడుతూ సాధికారత సాధించాలన్నారు. మహిళలు అన్నిరంగాలలో దూసుకుపోవాలని తెలియజెప్పారు. నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమైనప్పుడే ఆరోగ్యంగా ఉంటామని పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోగలుగుతామని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాష మాట్లాడుతూ ఇల్లు నిర్మించుకునే వారు ఇంటి నిర్మాణ సామాగ్రిని ఒకేసారి కొనుగోలు చేస్తే ఖర్చు తగ్గించుకోవచ్చు అన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణంలో కావలసిన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. బేస్మెంట్ కట్టుకున్న వారికి లక్ష రూపాయలు లెంటల్ లెవెల్ వరకు నిర్మించుకున్న వారికి మరో లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఈ విధంగా మొత్తంగా ప్రతి ఇంటికి ఐదు లక్షలు అందుతాయన్నారు. మేస్త్రీలను కూడా స్థానికంగా ఆయా గ్రామంలో ఉన్నవారినే ఎంపిక చేసుకుంటే ఖర్చు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరూ వర్షపు నీరు భూమిలోకి వెళ్లే విధంగా ఇంకుడు గుంత నిర్మాణం తప్పనిసరిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్గన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న, పశుసంవర్ధక శాఖ అధికారి రాధాకిషన్ తదితర అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతులకు వరంలాంటిది

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జఫర్‌గడ్, జూన్ 5 ప్రభాతవార్త :*



ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి (ఆర్.ఓ.ఆర్.) రికార్డ్స్ ఆఫ్ రైట్స్ యాక్ట్ ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా కోరారు. గురువారం జాఫర్గడ్ మండలంలోని కోనాయిచలం, చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను ఆర్డీవోతో కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు. భూభారతి విశిష్టతను తెలియజేశారు. హెల్ప్‌డెస్కుని వినియోగించుకోవాలని సూచించారు. దరఖాస్తులను నింపడంలో పొరపాట్లు చేయరాదని చెప్పారు. అధికారులు కూడా సంబంధిత లబ్ధిదారులతో ముందుగా మాట్లాడాలని, వారి సమస్యలు తెలుసుకోవాలని, తద్వారా పరిష్కరించడం సులభతర మవుతుందన్నారు. రికార్డులలో ఉన్న తప్పులను సరి చేయడం జరుగుతుందని లబ్ధిదారులు కూడా సహనం పాటించాలన్నారు. భూభారతిలో ప్రతిసమస్యకు పరిష్కారం లభిస్తుందని, అందుకు కావలసిన పత్రాలను కూడా సమర్పించాలన్నారు. ఏమైనా సందేహాలు, అపోహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. ఆర్డిఓ డీఎస్ వెంకన్న రెవెన్యూ అధికారులు సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూసదస్సులు

### - జనగామ ఆర్డీవో గోపీరాం

*బచ్చన్నపేట, జూన్ 5 ప్రభాతవార్త :*

రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు అని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జనగామ ఆర్డీవో గోపిరాం అన్నారు. గురువారం మండలంలోని కేశిరెడ్డిపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న రైతులకు సంబందించిన భూ సమస్యలపై సభలో ధరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. ఎలాంటి భూసమస్యలు ఉన్నా నేరుగా సభల్లో పిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వం ఆధికారులను గ్రామాల్లోకి పంపించి రైతు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సభల్లో రెతులు పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆయన వెంట డీటీ ఫణికిశోర్, ఆర్ఎలు వంశీకృష్ణ, మునావర్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ కాంగ్రేస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు



## మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల కు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి

### ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

*జూన్ 5, ప్రభాతవార్త, వరంగల్ కలెక్టరేట్ :*

562025 గురువారం రోజున వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ చంద్రశేఖర్ కి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి ఎస్) ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం



రాష్ట్రవ్యాప్తంగా 4 కాలేజీలు ఉండగా 3 కాలేజీలకు ఈ నెల 3వ తేదీన అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు వరంగల్ మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు అన్ని వసతులు మరియు ప్రాక్టికల్స్ కి అన్ని వసతులు ఉన్నా కూడా ఈ కళాశాల ఎత్తివేసే ఆలోచనలో ఉంది కాబట్టే నోటిఫికేషన్ ఇవ్వలేదని వారు అన్నారు. ఈ నోటిఫికేషన్ చూసిన వెంటనే వెటర్నరీ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కాబట్టి వెటర్నరీ పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన నోటిఫికేషన్ సవరణ చేసి వరంగల్ మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, జిల్లా నాయకులు పోలబోయిన రాజు, గాదె ప్రణయ్, పరిమళ శశిధర్, బండి అరుణ్, పి. కార్తీక్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ నీ నిర్మూలిద్దాం...

### పోరు యాత్రలో జేపీసీ నాయకులు....

### యువత గంజాయి మత్తుపానియల కు దూరంగా ఉండాలి....

### పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి......

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని కేశవపూర్, తిమ్మాపూర్ ,ఆరేపల్లి, బావుపెట గ్రామాలలో జేపీసీ నాయకులు ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందనీ అన్నారు యువత డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని గంజాయి గుడుంబా అంబార్ లకు దూరంగా ఉండాలని అన్నారు ఈ దేశములో పౌరులు ,ఉద్యోగులుగా , ,పారిశ్రామికవేత్తలుగా ఎదగా లేక యువత అర్ధాంతరంగా విగిత జీవులుగా ఉంటున్నారని అన్నారు గంజాయి మత్తు పానియలకు అలవాటు పడి కుటుంబాలలో కడువిషాదాన్ని నింపుతున్నారని అన్నారు సమాజాన్ని పట్టిపీడిస్తుంది. డ్రగ్స్ పై ప్రతి కుటుంబం యుద్ధం చెయ్యాలని వారన్నారు పౌరులు ఆరోగ్యంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని అన్నారు , ప్రభుత్వం డ్రగ్స్ పై కొత్త చట్టాలు తీసుకువచ్చి పోలీస్, నార్కోటిక్,ఎక్సైజ్ శాఖలు అధికార యంత్రాంగం డ్రగ్స్ ని అరికట్టడానికి మ్ముందుకు రావాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేపీసీ చైర్మన్ కళ లక్ష్మారెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గం జేపీసీ కోఆర్డినేటర్ దేగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, గాండ్ల పద్మ, అక్కన్నపేట మండల జేపీసీ ఇన్చార్జి వేముల జగదీష్, హుస్నాబాద్ నియోజకవర్గ జేపీసీ బాధ్యులు తాళ్లపెల్లి జగన్, తాళ్ల పెల్లి ప్రభాకర్, పెట్టెం కుమారస్వామి,ఒగ్గె శేఖర్, చుంచు ఐలయ్య,, తెలంగాణ అంబేద్కర్ సంఘం హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు సాతురి చంద్రమౌళి,బత్తిని రవీందర్ గౌడ్ ఏర రమేష్, ఏర భీంరాజ్, మేక శంకర్, ఏనుగుల సుధాకర్, పోలు కుమార్ ,చొల్లేటి మంజుల, ఆరేపల్లి దేవేందర్ ,పోలు హైమా, పంచాయతీ కార్యదర్శులు చిట్యాల శ్రీనివాస్, దీపిక, వివో ఏ వాణి , ప్రజా ప్రతినిధులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు



## నేడేరైతు మహోత్సవానికి తరలి రావాలి...

*భీమదేవరపల్లి జూన్ 5 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు మహోత్సవానికి రైతులు తరలిరావాలని రైతులను కోరారు. గురువారం రోజున రైతు బిడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈనెల 6 నుండి 7 వరకు జరిగే రైతు మహోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెటింగ్



కోపరేటివ్ చేనేత టెక్స్టైల్స్ శాఖ మంత్రివర్యులైన తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయ ఉద్యానవన పశుసంవర్ధక శాఖ మత్స్యశాఖ విభాగాలు, సంబంధిత విశ్వ విద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్ పి ఓ లు, స్టార్ టాప్ కంపెనీలు వ్యవసాయ సంబంధిత రంగాల ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన 150 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతులకు ఆధునిక వ్యవసాయం పై రైతులకు సూచనలు సలహాలు సందేహాలను నివృత్తి కోసం సంబంధిత శాస్త్రవేత్తలు,అధికారుల హాజరవుతారని తెలిపారు. భీమదేవరపల్లి మండల పరిధిలోని రైతులకు ప్రతి గ్రామం నుండి బస్సు సౌకర్యాలు కూడా ఉన్నందున రైతులు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొలు గురి రాజు దబ్బా శంకర్ దొంతరవేణి వెంకటేశ్వర్లు కొడకండ్ల సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం పై ఎస్ హెచ్ జీ లకు శిక్షణ...

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (జూన్ 5)ను పురస్కరించుకొని బల్దియా ఉద్యానవన శాఖ




ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా బృందాలకు (ఎస్ హెచ్ జీ) మొక్కలు నాటడం పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షి ంచాలని ఎస్ హెచ్ జీ బృందాలు ఇట్టి శిక్షణను సమర్థవంతం గా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ వో లు రమేష్ లక్ష్మారెడ్డి హార్టికల్చర్ అసిస్టెంట్ అనూహా సి ఓ లు శ్రీలత సుజాత మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే

### ఎన్ ఐ యు ఏ ప్రతినిధులతో సమావేశం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటున్నట్లు బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే అన్నారు.గురువారం జిడబ్ల్యుఎంసీ కార్యాలయంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్(ఎన్ ఐ యు ఏ) ప్రతినిధులతో నగరంలో బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించడానికి అధ్యయనం చేయడంఎం ఏ యు ఒప్పందం కుదుర్చుకోవడం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పి పి పి) ఏర్పాటు చేయడం, మెమోరండం ఆఫ్ అండర్స్టాండింగ్ తదితర అంశాలపై చర్చించారు.దీనికి సంబంధించిన డిపిఆర్ రూపొందించి తదుపరి చర్యల నిమిత్తం పంపడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు .ఈ సమావేశంలో ఎన్ ఎస్ యు ఐ కన్సల్టెంట్ వినేష్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, బల్దియా ఈ ఈ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి.

### అలీప్ మేనేజింగ్ కమిటీ మెంబర్ మహాలక్ష్మి ఏపీ డి రేణుకాదేవి

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 5 ప్రభాతవార్త:*

స్వయం సహాయక బృందాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెనియర్ ఆఫ్ ఇండియా (అలీప్) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆ సంస్థ మేనేజింగ్ కమిటీ మెంబర్ మహాలక్ష్మి , స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ మోహిత్, డిఆర్డిఏ అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి లు అన్నారు గురువారం వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో




జిల్లాలోని మహిళా పారిశ్రామికవేత్తలకు ఒక్కరోజు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న రైసింగ్ అండ్ యాక్సలరేటింగ్ ఎంఎస్ఎంఇ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్)లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లు సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఔత్సాహిక మహిళలకు శిక్షణ తదనంతరం 15 రోజుల పాటు పరిశ్రమ నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మెళుకువలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆచరణీయ పరిశ్రమలకు ఉద్యమి రిజిస్ట్రేషన్, బ్యాంకుల ద్వారా ఋణ సహాయం కూడా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు ఈ సదవకాశమును అర్హత ఆసక్తి కలిగిన మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ర్యాంప్ అవగాహన సదస్సులో ఏపీడీ రేణుకా దేవి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు భవాని, సరిత అనిత ఏపిఎమ్ లు సుధాకర్ అశోక్, గీత జిల్లాలోని సీసీలు గోలి కొమురయ్య కుమారస్వామి శారద మంజుల మహేందర్ పిఆర్పీలు మహబూబా కవిత మోనిక మేనక ఆలీ సమస్త టీం సభ్యులు జిల్లాలోని వివిధ మండలాల మహిళా మినీ పారిశ్రామికవేత్తలు మోడెం కవిత జనగాం మోనిక, కొంగ రజిత భాను తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## సీఎంను కలిసిన ట్రైనీ ఐఏఎస్ కొయ్యడ ప్రణయ్ కుమార్

*రఘునాథపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో 2024 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐఏఎస్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్



మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసీఆర్ హెచ్ఆర్డీ)లో శిక్షణ పొందుతున్న ఐఏఎస్‌లు కోయ్యడ ప్రణయ్‌కుమార్ తో సౌరభ్ శర్మ, సలోని చాబ్రా, హర్ష చౌదరి, కరోలిన్ చింగియన్ మవాయి తదితరులు ఎంసీఆర్హెచ్ఆర్డీ వైస్‌ఛైర్పర్సన్ శాంతికుమారి ఆధ్వర్యంలో సీఎంను కలిశారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్‌లను సీఎం రేవంత్ రెడ్డి అభినందించి వారికి బాధ్యతల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, ఇంటెలిజన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి, కోర్సు డైరెక్టర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలి
### - ఎంపీడీవో మల్లికార్జున్

*బచ్చన్నపేట, జూన్ 5 ప్రభాతవార్త:*

మానవాళి మనుగడకు మొక్కలే ప్రాణమని, ఇందుకు ప్రతీఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని బచ్చన్నపేట ఎంపీడీవో మల్లికార్జున్ సూచించారు. గురువారం మండలంలోని ఆలీంపూర్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అంతకు ముందుగా గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం బాగుంటేనే ప్రతీఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతీ ఇంటిముందు మొక్కలు నాటాలని, ఊరంతా హరిత వనాలుగా తీర్చి దిద్దాలన్నారు. గ్రామ పంచాయతీలో రికార్డులను పకడ్బందీగా నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలన్నారు. జనన, మరణ రికార్డులు ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చి దిద్దాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తడిపొడి చెత్తను పంచాయతీ ట్రాక్టర్కు వేరుచేసి ఇవ్వాలని, రోడ్లపై చెత్తా చెదారం వేయకూడదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల్నే రేవతిగౌడ్, కారోబార్ మురళి, ఫీల్డు అసిస్టెంట్ పాకాల రాజేశ్వర్, అంగన్వాడీ టీచర్లు విజయ, వినోద, గ్రామ మహిళలు పాల్గొన్నారు.



## పచ్చదనంతోనే పర్యావరణం.. ప్లాస్టిక్ నిషేదిద్దాం

*నర్మెట, జూన్ 5 ప్రభాతవార్త:*

పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నిషేదిస్తేనే మానవ మనుగడ సాధ్యం అవుతుందని తహశీల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు,



ఎంపీడీవో బోడపాటి అరవింద్ చౌదరి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి ఆవరణలో రైతులు వ్యవసాయానికి యోగ్యం కాని భూములలో మొక్కలునాటి పర్యావరణ సమతుల్యానికి తోడ్పాటు అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, కర్ర రత్నాకర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చదనంతోనే పర్యావరణం.. ప్లాస్టిక్ నిషేదిద్దాం

*నర్మెట, జూన్ 5 ప్రభాతవార్త:*

పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నిషేదిస్తేనే మానవ మనుగడ



సాధ్యం అవుతుందని తహశీల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు, ఎంపీడీవో బోడపాటి అరవింద్ చౌదరి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి ఆవరణలో రైతులు వ్యవసాయానికి యోగ్యం కాని భూములలో మొక్కలునాటి పర్యావరణ సమతుల్యానికి తోడ్పాటు అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, కర్ర రత్నాకర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా, మండల గ్రంథాలయాలకు నిధులు ఇవ్వాలని వినతి

*రఘునాథపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:*

జనగామ జిల్లా కేంద్రంతోపాటు మండలకేంద్రాలలో గ్రంథాలయ సంస్థ నిర్మాణానికి నిధులు కేటాయించాలని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు గురువారం హైదరాబాదులో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. రియాజ్, కార్యదర్శి శ్రీహరి కి వినతిపత్రం



అందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ నూతన భవనం, రఘునాథపల్లి జఫర్గడ్ మండల గ్రంథాలయ భవనాల అదేవిధంగా మండలాల గ్రంథాలయాల సిబ్బంది కొరత ఉండడంతో ఔట్సోర్సింగ్ సిబ్బంది నియమించాలని కోరామని, దానికి వారు సానుకూలంగా స్పందించి సంబంధిత మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మాట్లాడి నిధులు విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## భూభారతి సదస్సులతోనే భూసమస్యలు పరిష్కారం

*రఘునాథపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :*

భూభారతి రెవెన్యూ సదస్సులతోనే రైతుల భూ సమస్యలు పరిష్కరించబడతాయని తహసిల్దార్ ఎండి.మోసిన్ తెలిపారు. గురువారం



మండలంలోని నిడిగొండ, బాజీపేట గ్రామాల రైతు సదస్సులో వారు మాట్లాడుతూ రైతులు భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025 అమల్లో భాగంగా మండలంలోని రెవెన్యూ గ్రామాలలో భూభారతి రైతు సదస్సులను గ్రామాల వారీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు తమ భూమి రికార్డుల తప్పులను, అర్హత ఉండి రెవెన్యూ రికార్డులయందు పేర్లు నమోదు కాకపోయినను, మరేఇతర భూ సమస్యలు ఉన్నా రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకుంటే క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవీందర్, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు మల్లేష్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు పలువురు పాల్గొన్నారు.

## జంతు శాస్త్ర విభాగంలో జాతీయ సదస్సు ప్రొసీడింగ్స్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 5 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర విభాగం గత మార్చి 11, 12 న నిర్వహించిన "ఇనోవేటివ్ టెక్నిక్స్ ఇన్ యానిమల్ బయోటెక్నాలజీ అండ్ ఇమ్యూనాలజీ ఫర్ డిసీజ్ ప్రివెన్షన్ అండ్ మేనేజ్‌మెంట్" అనే జాతీయ



సదస్సు యొక్క పూర్తి పరిశోధనా పత్రాలతో కూడిన ఐ.ఎస్.బీ.ఎన్ నంబర్ కలిగిన ప్రొసీడింగ్స్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం గురువారం విశ్వవిద్యాలయ వీసీ ఛాంబర్‌లో నిర్వహించబడింది. కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, జీవశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ షమిత, ఆ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు వెంకయ్య, ఇస్తారీ, నారాయణలు ఈ ప్రొసీడింగ్స్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ ప్రొసీడింగ్స్‌లో జంతు జీవసాంకేతికం రోగ నిరోధక శాస్త్రాల్లో వినూత్న పద్ధతులపై దేశవ్యాప్తంగా నిపుణులచే సమర్పించబడిన పూర్తి పత్రాలు పొందుపరచబడ్డాయి. కేయూ వీసీ, రిజిస్ట్రార్ లు జంతుశాస్త్ర కార్యకలాపాలను అభినందించారు. మరిన్ని ఇలాంటి శాస్త్రీయ గ్రంథం ప్రచురించాలని ఆకాంక్షించారు.

## ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా ప్రొ.సుంకరి జ్యోతి బాధ్యతలు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 5 ప్రభాతవార్త :*

యూనివర్శిటీ మహిళా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి ప్రనిన్సిపాల్‌గా పనిచేసిన డా.మధుశ్రీ నుంచి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించారు.



# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

**-సిఐ రఘుపతిరెడ్డి**

**ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం**

నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని టౌన్ సిఐ రఘుపతి రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ఏఎన్ఆర్ సేవా స్వచ్ఛంధ సంస్థ బాధ్యులు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం నర్సంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ రఘుపతి చేతుల మీదుగా మామిడి మొక్కను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ మనుగడ అంతరించి పోకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి, భవిష్యత్ తరాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణవేత్త, ఉత్తమ సేవా అవార్డ్ గ్రహీత రాజశేఖర్ మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బ తినకుండా, అధిక ఉష్ణోగ్రతలు అరికట్టడానికి ఇంధన కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ రవికుమార్, ప్రతిభ స్వచ్ఛంధ సంస్థ, అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్, స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, కాసుల వెంకటాచారి, గుంటి సంజీవ, పోలీసులు వీరన్న, శ్రీలత, మహేష్, భిక్షపతి, రవిలు పాల్గొన్నారు.

**-న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో...**



పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా సంస్థ నర్సంపేట ఆధ్వర్యంలో గురువారం గౌరవ మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, సబ్ జడ్జి డి.వరూధిని అధ్యక్షతన కోర్ట్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ అందరు తప్పనిసరిగా మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కే.సంజయ్ కుమార్, కార్యదర్శి మోటూరి రవి, న్యాయవాదులు దాసి రమేష్, పుట్టపాక రవి, టీ.సునీత, మరియు కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్)లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రసాయన శాస్త్రం విభాగము ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ భద్రు భుక్య సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుని యొక్క బాధ్యత అని, పర్యావరణ రక్షణ ప్రతి ఒక్క పౌరుడు ప్రాథమిక విధిగా భావించి పర్యావరణ రక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అధ్యాపకులకు రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ చేతుల మీదుగా పర్యావరణరహితమైన జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్రం అధ్యాపకులు డా.భూక్యా భద్రు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.బైరి సత్యనారాయణ, స్టాఫ్ సెక్రెటరీ డా.సోమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఎస్.కమలాకర్, రహీముద్దీన్, డా.బి.గాయత్రి, డా.రాంబాబు, డా.రాజీరు, డా.సంధ్య, ఆర్.రుద్రాణి, రజిత, పూర్ణచందర్, వీరన్న, రమేష్, గ్లోరీ, మాధవి, లక్ష్మి, దివ్య, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## చిన్నారిని ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు

నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరి సంధ్య-మురళీ దంపతుల కుమార్తె చిన్నారి బైరి యశస్విని నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని యశస్విని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, దామెర పూర్ణచందర్, సంగెపు తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇంటి నిర్మాణ భూమి పూజచేసిన టీపీసీసీ సభ్యులు

నెక్కొండ, జూన్ 5, ప్రభాతవార్త



నెక్కొండ మండలం తోపనపల్లిలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు రత్నపురపు రమ-శ్రీనివాస్ ఇంటి నిర్మాణ భూమి పూజ నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఇదునూరి సాయికృష్ణ, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, కొత్తపల్లి రత్నం, గ్రామ పార్టీ అధ్యక్షులు వర్రె సూరయ్య, రామాలయం చైర్మన్ చంద్రహాస, రామాలయం కమిటీ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ చాగంటి నారాయణ, భూషబోయిన జంపయ్య, అంబటి ఇంద్రసేనారెడ్డి, కక్కెర్ల రాజు, మాశెట్టి యాదగిరి, అంబటి వీరారెడ్డి, కుల్ల వెంకటయ్య, చాగంటి తిరుమల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా బొడ్రాయి,ఆంజనేయ స్వామి ప్రతిష్టాపన ఉత్సవాలు

నెక్కొండ, జూన్ 5, ప్రభాతవార్త

నెక్కొండ మండలం కస్నాతండా శివారు రాంనగర్ కాలనీలో బొడ్రాయి(గ్రామదేవత), ఆంజనేయస్వామి ప్రతిష్టాపన ఉత్సవాలు కన్నుల పండువగా సాగాయి. సోమవారం నుండి మొదలైన ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పూజాలు, హోమాలు సాగాయి. గణపతి ఏకాశీతిపద వాస్తు క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర మండల దేవతారాధన చేసి హోమాలు చేశారు. భూలక్ష్మీ మహాలక్ష్మీ సమేత భువనేశ్వర స్వామి వారికి, మూలమంత్ర హవనం నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం విగ్రహ ప్రతిష్టాపన చేసి బలిహరణ చేశారు. నెక్కొండ పురోహితులు, శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాల అర్చకులు బీబీఎస్ శాస్త్రీ, వాస్తు జ్యోతిష వేద పండితులు శ్రావన్ శాస్త్రి, వాస్తు జ్యోతిష సిద్దాంతి అన్వేష్ శాస్త్రి ఆధ్వర్యంలో బొడ్రాయి, ఆంజనేయస్వామి ప్రతిష్టాపన సాగింది. వైదిక క్రతువును కరీంనగర్ వేద పండితులు కొల్లాపురం సురేష్ శర్మ, విజయవాడ వేద పండితులు కల్లూరి కౌశిక్ శర్మ, హైదరాబాద్ వేద పండితులు దామెర హయగ్రీవాచార్యులు, భద్రాచలం వేద పాఠశాల అభ్యాసకులు ఎల్లాప్రగడ రిత్విక్ సాయిరాం, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాలు అర్చకులు గోపాలకృష్ణమూర్తి శర్మ, పురోహితులు వరప్రసాద్ శర్మ నిర్వహించగా ప్రతిష్టాపన కమిటీ సభ్యులు కుటుంబ సమేతంగా హోమాలు పూజలు కుంకుమార్చనలలో పాల్గొన్నారు. బొడ్రాయి ప్రతిష్ట కావడంతో కుటుంబ సభ్యులు బంధువుల రాకతో కస్నా తండా శివారు రామనగర్‌లో పండగ వాతావరణం నెలకొంది.



## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త



మండలంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉపాధిహామి గ్రామపంచాయతీ మండల పరిషత్‌ల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రం చేయడం, ప్లాస్టిక్ నివారణతో పాటు మొక్కలు నాటడం, పర్యావరణాన్ని కాపాడాలంటూ ప్రతిజ్ఞ చేయడం వంటి పనులు చేపట్టారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్, సీసీలు కట్టయ్య, సుజాత, మంజుల, మాణిక్యం తదితరులు ఉన్నారు.

**-నేడు పర్యావరణంపై పోటీలు...**

కాగా ఈ వేడుకను పురస్కరించుకొని నేడు స్నేహ సంఘాల బాలికల యువతుల కోసం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎపిఎం ఈశ్వర్ తెలిపారు. స్నేహ సంఘాల సమ్మర్ క్యాంపు ముగింపులో భాగంగా పర్యావరణంపై డ్రాయింగ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని బాలికలు, విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. గెలుపొందిన వారికి ఈ నెల 10న బహుమతుల పంపిణి ఉంటుందన్నారు.

## ఇండ్లను మంజూరి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త

పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి అన్నారు. మండలంలోని జల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించి భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు విడుతల్లో ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరి చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ఇండ్ల మంజూరికి మొండి చేయి చూపారన్నారు. ఇవేకాకుండా సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతాయన్నారు. నాయకులు తొగరు చెన్నారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాలునాయక్, అంబాల రవి, కొమ్మాలు, బాలరాజు, వెంకన్న, యాకుబ్‌పాష, రంజిత్‌కుమార్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షన ప్రతి ఒక్కరి బాధ్యత

దుగ్గొండి, జూన్ 5, ప్రభాతవార్త



పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని మండల ప్రత్యేకాధికారి జీ.అనసూర్య, ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. గుఎరువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటాపురం గ్రామపంచాయతీ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అందులో ముఖ్యంగా ప్లాస్టిక్ నివారణ చేయాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటిని శుభ్రంగా ఉంచుకుంటూ తడిపొడి చెత్తను ట్రాక్టర్‌కు అందించాలని, మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో దయ్యాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, హార్టికల్చర్ ఆఫీసర్ జ్యోతి, మార్కెట్ డైరెక్టర్ హింగె రామారావు, అంగన్వాడీ టీచర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**

**సిపిఐ,సిపిఎం జిల్లా కార్యదర్శిలు**

**కొరిమి రాజ్ కుమార్**



*భూపాల్లిపల్లి,ప్రభాతవార్త*

బందు సాయిలువామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ధర్నా, నిరసదేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, బందు సాయిలు డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆపరేష న్ కగార్ ను నిలిపివేయాలని కోరుతూ సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రవాదులతో చర్చలు జరిపిన ప్రభుత్వం అసమానతల కోసం పోరాటం చేస్తున్న మావోయిస్టులను అతి కిరాతకంగా ఎన్కౌంటర్ లో చంపడం దుర్మార్గం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని మావోయిస్టుల తో శాంతి చర్చలు జరిపి జనజీవన స్రవంతిలో కలిసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే అందుకే మావోయిస్టులను అంతం చేయాలని చూస్తుందని అన్నారు. 2026 లో ఆపరేషన్ కాగర్ పేరుతో మావోయిస్టు లను అంతం చేయాలనే దురుద్దేశంతో బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గమైన చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. మావోయిస్టులు ఈ దేశ పౌరులేనని భారత రాజ్యాంగంలో జీవించే హక్కు ప్రతి మనిషికి కల్పించిందని రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మనిషిని మనిషి చంపుకోవడం ఏంటని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో వామపక్ష నాయకులు సోతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజు సతీష్,వెలిశెట్టి రాజయ్య నేరెళ్ల జోసెఫ్ మాతంగి రామచందర్,శేఖర్, పొన్నగంటి లావణ్య,గోమాత,శ్రావణి,స్వరూప ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## క్యాన్సర్ పై అవగాహన

*భూపాలపల్లి, జూన్ 05, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలో ప్రధాన హాస్పిటల్స్ మరియు రెనోవా క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ తరుణ్ రెడ్డి, డాక్టర్ ప్రధాన్ రొమ్ము క్యాన్సర్ గర్భసంచి క్యాన్సర్ తదితర విషయాలపై హాజరైన వారికి అవగాహన కల్పించారు. డాక్టర్ తరుణ్ రెడ్డి, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ అనూష లు పాల్గొన్నారు.

## బదిలీ అధికారికి ఘన సన్మానం

*భూపాలపల్లి, జూన్ 05, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఒకటవ గనిలో పనిచేస్తున్న నియర్ అండర్ మేనేజర్ పూర్ణచందర్ ఏరియా రెస్క్యూ స్టేషన్ ఇన్చార్జిగా బదిలీ కాగా గని ఆవరణలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గని మేనేజర్ తిరుపతి, సేఫ్టీ ఆఫీసర్ మనోజ్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కేటీకే ఒకటవ గనిలో పూర్ణచందర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, మైనింగ్ స్టాప్ హుస్సేన్, నరేష్, ఆర్కే పాండే, సాంబయ్య, రాజారాం, ఆనంద్, శ్రీధర్, రఘు, శశిధర్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గని మేనేజర్‌కు సన్మానం

*భూపాలపల్లి, జూన్ 05, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఫైవ్ ఇంక్లైన్ గనికి బదిలీపై వచ్చిన కొత్త మేనేజర్ నారాయణ కు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి శాలువాతో కప్పి పూలవృక్షం ఇచ్చి సన్మానం చేయడం జరిగింది. మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి నారాయణమూర్తి, దామోదర చారి, కె.వి.కృష్ణారెడ్డి, జి శ్రీనివాస్, యు కుమారస్వామి, ఎన్ సత్తి, కే తిరుపతిరెడ్డి, వై ప్రకాష్, పి సమ్మిరెడ్డి, ఎంసుధాకర్, పి భద్రయ్య, సిహెచ్ రామచందర్, పి రాజయ్య, ప్రవీణ్, వై చందు, జె సతీష్, రాజ్ కుమార తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

*భూపాలపల్లి, జూన్ 05, ప్రభాతవార్త*



సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న కేటీకే 5 వ గని మేనేజర్ జాకీర్ హుస్సేన్ ను ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ జాకీర్ హుస్సేన్ కేటీకే అయిదవ గని కి చాలా సేవ చేశారని, , ఉత్పత్తి ఉత్పాదకతలను చాలా వరకు మెరుగు పరిచారు, ఆయన లేని లోటు సింగరేణి భూపాలపల్లి ఏరియాకు లోటు కలుగుతుందని జీఎం పేర్కొన్నారు. భూగర్భ గనులలో భూపాలపల్లి ఏరియా లో నే కేటీకే 5వ మైన్ ను నెంబర్ 1 వుంచడం లో జాకీర్ హుస్సేన్ వల్లనే సాద్యమైనదని, సేఫ్టీ వీక్ లను గని ఆవరణలోఘనంగా నిర్వహించే వారని, ఉద్యోగులను ఉత్పత్తి ఉత్పాదకతల పై ఉత్తేజపరిచేవారని మరియు సింగరేణి అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ చాలా కార్యక్రమాలు విజయవంతం చేశారని తెలియజేశారు. ఉద్యోగికి బదిలీ అనేది సహజమని ఎక్కడికి వెళ్లినా సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఎర్రన్న, ఎన్విరల్ న్మెంట్ అధికారి పోషమల్లు, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, ఐటీ మేనేజర్ రజిని తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టాలి

*భూపాలపల్లి, జూన్ 05, ప్రభాతవార్త*

ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టాలని, చెట్లని నాటాలని ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ కవీంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు తల్లి కొసం ఒక్క చెట్టు అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు దృడ సంకల్పంతో చెట్లను నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఏరియా జీఎం ఆఫీస్ లో ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేపించారు. అనంతరం చెట్లను నాటారు, ఉద్యోగులకు కాగితపు బ్యాగులను అందజేశారు. ప్లాస్టిక్ కాలుష్యం ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యమైన పర్యావరణ సమస్యగా మారిందని, మహాసముద్రాలు, వన్యప్రాణులు, సమస్త జీవజాలాలతో పాటు మానవ ఆరోగ్యానికి ప్రమాదకరంగా తయారయ్యాయని, ఏటా 300 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నివేదిక తెలియజేస్తుందని, అందులో సుమారు 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు జలావరణంలో ప్రవేశిస్తున్నాయి. వ్యవసాయ కార్యాకలాపాల్లో కూడా ప్లాస్టిక్ ఆధారిత వస్తువుల్ని, పదార్థాల్ని వాడడం వల్ల సాగు భూముల్లో కూడా పాలథీన్, నైలాన్, పాలీఅక్రైలేట్ వంటి మోనోప్లాస్టిక్లు పేరుకుపోయి అవి ఆహార ఉత్పత్తుల్లోకి చొరబడుతున్నాయని. పర్యావరణంలో ప్లాస్టిక్లు కలవడం వల్ల కలుగుతున్న నష్టం ఎంతో తెలిస్తే ఆశ్చర్యం కలగకమానదు అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్లను తగ్గించడం, పునర్వినియోగ ప్రత్యామ్నాయాలను స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం అమలు చేయాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు కొత్త నైపుణ్యాలు, సాంకేతికతలు, వ్యూహాలపై నిరంతరం పరిశోధనలకు నిధులు సమకురుస్తూ ప్రోత్సహించాలని, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేందుకు కలిసి పనిచేద్దామని ఆయన పిలుపు ఇచ్చారు. ఇకనుంచి భూపాలపల్లి జీఎం ఆఫీస్ లో టీ కప్పులను వాడకుండా స్టీల్ కప్పులను మాత్రమే వాడే విధంగా ప్రోత్సహించాలని ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి పోషమల్లు కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీఎం జోతి, ఏరియా ఇంజనీర్, ఎర్రన్న, డీజీఎం( సివిల్) రవికుమార్, పర్సనల్ మేనేజర్ కావూరి. మారుతి, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, ఐటీ మేనేజర్ రజిని, పర్చేస్ అధికారి ప్రదీప్, ఏరియా సర్వే అధికారి సైలెంద్ర కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నిరుపేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*దుగ్గొండి, జూన్ 5, ప్రభాతవార్త*

నిరుపేదలకు అన్ని రకాల మౌళిక సౌకర్యాలు కల్పించి వారి అభివృద్ధికి పాల్పడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని స్వామిరావుపల్లెలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజలో ముగ్గు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఎంపిక ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం చేపట్టి ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు, మాజీ సర్పంచ్ ఇంగోలి రాజేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మోర్తాల చిన్నబాబురావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొర్కల ప్రశాంత్, అనంతరావు, ఖాదర్బాజీ శ్రీను, దాసరి రాజు, తప్పెట్ల సురేష్, బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ, కూరతోట సురేష్, కొలుగూరి సుమంత్, గ్రామ సీనియర్ నాయకులు దాసరి రాజు, బాబురావు, గైకోటి, రాజు, చంద్రశేఖర్, జమలాపురం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ హామీపై కార్మికుల సమ్మె విరమణ

మహబూబాబాద్ టౌన్,మే5,(ప్రభాతవార్త):
గత ఐదు నెలలుగా పెండింగ్ వేతనాలు మంజూరు కాకపోవడంతో మున్సిపల్ కార్మికులకు గురువారం సమ్మెకు దిగారు. దీంతో మున్సిపల్ కమిషనర్ హామి ఇవ్వడంతో సమ్మె విరమణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, బి.అజయ్‌లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఐదు నెలలు నుండి వేతనాలు రాకపోతే వారు కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఐదు నెలల నుండి వేతనాలు రాకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు.



రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటిలో ప్రతి నెల కార్మికులకు వేతనాలు చెల్లిస్తుంటే మహబూబాబాద్‌లో మాత్రం అధికారుల నిర్లక్ష్యంతో వేతనాలు రావడం లేదన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. కుమ్మరికుంట్ల నాగన్న, రేషపల్లి నవీన్, కాంపల్లి శ్రీనివాస్, మధుసూదన్, శ్రీకాంత్, కాగితపు శ్రీనివాస్, పుష్పరాజ్, వెంకటరమణ, ఎల్లయ్య, వీరన్న, జగన్, వెంగళరావు, పద్మ, సుగుణ, కృష్ణ, ఏలేంద్ర, ధర్మ, ధనమ్మ, అర్చన పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

పర్వతగిరి, జూన్ 5, ప్రభాతవార్త
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మరియు డిసిఓ వరంగల్ ఎం.నీరజ, ఎంపిడిఓ ఎం.శంకర్ నాయక్ మరియు హౌసింగ్ ఏఇ డి.ఉదయశ్రీ గ్రామంలో సాయిబాబా గుడిలో మొక్కలు నాటడం ప్లాస్టిక్ నిషేదం గురించి ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా సోమారం గ్రామములోని కిరాణం దుకాణదారులకు షాప్‌లో ప్లాస్టిక్ కవర్లు వాడకూడదు అని కస్టమర్లు ఎవరికీ వారే క్యారీ బ్యాగులు తెచ్చుకోవాలని,చికెన్ షాప్‌కి వెళ్లేవారు స్టీల్ బాక్స్ తీసుకెళ్లాలి అని ప్లాస్టిక్ వాడడం వల్ల ఆరోగ్యానికి హానికరం క్యాన్సర్‌కు కారకం అని ప్లాస్టిక్ భూమిలో పడేస్తే 100 సంవత్సరాల వరకు అది భూమిలోనే



ఉంటుంది మరియు దానివలన చెట్లు పెరగక వాతావరణం మార్పులు వస్తాయి అని అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా జమలాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులు సందర్శించారు.మరియు లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు చేయాలని మొత్తం 4 దశల్లో డబ్బులు చెల్లిస్తారు అని బేస్‌మెంట్ లేవల్ పూర్తి అయినవారిక మొదటిదశ విడతగా 1 లక్ష రూపాయలు మంజూరు అవుతాయి అని తదుపరి లెంటర్ లెవల్ పూర్తయ్యినవారికి తదుపరి రెండవ దశలల్లో 1లక్ష రూపాయలు మంజూరు అవుతాయి అని తదుపరి స్లాబ్ లెవెల్‌లో మూడవ దశలలో 2లక్షల రూపాయలు మంజూరు అవుతామి అని తదుపరి నిర్మాణం పూర్తయి పెయింటింగ్ పని అంతా అయ్యాక 4వ దశలలో 1లక్ష రూపాయలు మంజూరు అవుతాయి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సోమారం కార్యదర్శి మరియు జమలాపురం కార్యదర్శి,జమాల్‌పురం ఇందిరమ్మ కమిటీ సభ్యులు జిల్లా కనకయ్య, ఎఫ్ఏలు, మహిళ సంఘం సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది హాజరైనారు.

### అతిగా మద్యం త్రాగి వాహనాలు

# నడిపిన కేసులలో 14 మందికి జరిమానా

కొత్తగూడెం లీగల్, జూన్ 5 - ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 14 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ లు జి. విజయ, తుంగ రాకేష్‌ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా ఇద్దరిని (2) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా పన్నెండు మంది (12) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా, అట్టి జర్మానాలు చెల్లించారు.

# గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఆర్‌డిఓ కృష్ణవేణి**

గార్ల, జూన్5 (ప్రభాతవార్త):
భూసమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఓ కృష్ణవేణి అన్నారు. భూభారతి రైతు సమస్యల పరిష్కారంలో భాగంగా గురువారం మండల పరిధి గోపాలపురం గ్రామపంచాయితీలో నిర్వహిస్తున్న రెవిన్యూ గ్రామసభలో ఆమే పాల్గొని పరిశీలించి భూభారతి చట్టం 2025పై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు రైతుల భూసమస్యలను పరిష్కరించి వారికి భూములపై పూర్తి హక్కులను కల్పిస్తుందన్నారు. భూరికార్డులలో మీపేరు తప్పు ఉన్నా, భూమి విస్తీర్ణంలో మార్పులు, వారసత్వ భూముల సమస్యలు, సర్వేనంబర్ తప్పు, పాసుబుక్కు లేకపోయినా, సాదాబైనామా



కేసులు, హద్దుల నిర్ధారణ, పార్టు-బి లో చేర్చిన భూసమస్యల సంబంధించిన ధరఖాస్తులను భూభారతి రెవిన్యూ సదస్సులలో స్వీకరించబడునని సూచించారు. స్వీకరించిన ధరఖాస్తులను భూభారతి చట్టం 2025 ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, నిర్ణిత గడువులోపు మీ సమస్యలను పరిష్కరించబడుతాయని సూచించారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మండల పరిధి ఆయా గ్రామపంచాయితీలలో అధికారులు సాయంత్రం వరకు అందుబాటులో ఉంటు మీ ధరఖాస్తులను స్వీకరిస్తారని, రైతులు గ్రామ సదస్సులను సద్వినియోగించుకోవాలని తెలిపారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రెవిన్యూ సదస్సులలో ధరఖాస్తుల స్వీకరణ పూర్తి అయిన తదుపరి విచారణ నిమిత్తం క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చే రెవిన్యూ అధికారులతో సహకరించాలని ఆమే కోరారు. మొత్తం అందిన ధరఖాస్తులు గోపాలపురం పంచాయితీలో 121, రాంపురం పంచాయితీలో 51 ధరఖాస్తులు రైతుల నుండి స్వీకరించడం జరిగిందని అనంతరం తహాశీల్దార్ శారద తెలిపారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ శారధ, డిప్యూటీ తహాశీల్దార్ సంజీవ, ఆర్ఐ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీరాం, తదితరులున్నారు.

## మహబూబాబాద్ వార్త



# రోడ్డు ప్రమాదంలో తండ్రి,కొడుకు దుర్మరణం

**-దుబ్బతండాలో విషాదచాయలు**

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):



రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలానికి చెందిన తండ్రికొడుకు దుర్మరణం పాలైన విషాదకర సంఘటన గురువారం ఖమ్మం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జిల్లాలోని దోర్నకల్ మండలం బుర్గంపాడు శివారు దుబ్బతండాకు చెందిన మాజీ సర్పంచ్ అజ్మీర భారతి భర్త అజ్మీర బాల్యా, తన కుమారుడు అజ్మీర సాయిని కాలేజిలో జాయిన్ చేయించడానికి ఖమ్మం వెళ్తుండగా ఎన్.టి.ఆర్ సర్కిల్‌లో సిగ్నల్ వద్ద ఎదురుగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో తండ్రి,కొడుకులు ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఒకే కుటుంబంలో తండ్రికొడుకులిద్దరు మరణించడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ విషయం తెలిసిన వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృత దేహాలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట రాయల వెంకటేశ్వర్లు, నరేష్, వెంకటనారాయణ, మోహన్, శ్రీను, సుధాకర్, ప్రశాంత్, రవి, శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా పర్యావరణ దినోత్సవం

మహబూబాబాద్ టౌన్,జూన్5,(ప్రభాతవార్త):



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జిల్లా కోర్టులో ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. అధనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, జిల్లా కోర్టుల ముఖ్య కార్యనిర్వహణ అధికారి క్రాంతికుమార్, సీనియర్ న్యాయ వాదులు సురేష్‌రెడ్డి, కొంపెల్లి వెంకటయ్య, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్5,(ప్రభాతవార్త):
రాష్ట్ర ప్రభుత్వం భూభారతిపై నిర్వ హిస్తున్న రెవెన్యూ సదస్సు లను అధికారులు పకడ్బ ందీగా నిర్వహించాలని జిల్లా అధనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి



అన్నారు. గురువారం శనిగపురంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట తహాశీల్దారు , రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

నర్సింహులపేట,05 ప్రభాత వార్త:



నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరమని పడమటిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పలయ్య అన్నారు.గురువారం మండలంలోని పడమటిగూడెం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్ మాట్లాడుతూ అంతర్గత రోడ్లతో గ్రామాలను అభివృద్ధి చేయడంలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కీలకమైన పాత్ర వహించారన్నారు.రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లు ఇతర కార్యక్రమాల అభివృద్ధిలో ప్రజా ప్రభుత్వం దూసుకెళ్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మహిపాల్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,విజయపాల్ రెడ్డి,కమలాకర్ రెడ్డి,చిర్ర ఉపేందర్ గౌడ్,చిర్ర మధు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్

నర్సింహులపేట,జూన్05: ప్రభాతవార్త



మండలంలోని వంతడపల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు దివంగత బానోతు మాల్యా కుమార్తె రాజశ్రీ,సుధాకర్ ల వివాహా వేడుకకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఎల్ మధుసూదన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుంభం సుధీర్ రెడ్డి,మాలోతు బాలు నాయక్, సంజీవరెడ్డి,రాములు,కిషన్,గణేష్, భాస్కర్,రాజు,సునీల్ తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 5



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తోర్రూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి విజయలక్షి ్మ అన్నారు అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలం పరిధిలో పర్యావరణ దినోత్సవాన్ని మొక్కలను నాటి ఘనంగా జరుపుకున్నారు అనంతరం మండల కేంద్రంలోని రేంజ్ ఆఫీసులో పలువురికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు భి సక్రం, సమ్మయ్య, రామారావు, తదితరులు పాల్గొన్నారు


## ఉచిత సన్న బియ్యం పంపిణీలో దొడ్డిబియ్యం

### అవాక్కైన లబ్ధిదారుడు

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 5



ప్రజా పంపిణీ రేషన్ షాప్ లో సన్న బియ్యం బదులు దొడ్డు బియ్యం రావడం మండలంలో కలకలం సృష్టించింది లబ్ధిదారుడు భోలగాని యాకయ్య తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చిన్న నాగారం గ్రామంలోని షాప్ నెంబర్ 26 లో గురువారం ఉదయం తను ఉచిత బియ్యం తీసుకోవడానికి వెళ్లానని బస్తాలో విప్పి చూడగా పై వరకు సన్న బియ్యం ఉన్నాయని ఆ బియ్యం తను తెచ్చుకున్న బస్తాలో పోసి చూడగా సన్న బియ్యం బదులు దొడ్డు బియ్యం రావడంతో అవాక్కైనట్లు తెలిపారు ఈ విషయం డీలర్ కు తెలియజేయగా అవి వాపస్ తీసుకొని సన్న బియ్యం ఇచ్చి పంపించాడని తెలిపాడు లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా పరిశీలించి బియ్యం తీసుకోవాలని ప్రజలకు సూచించారు కాగా ఇట్టి విషయమై రేషన్ డీలర్ బైరు సావిత్ర ను వివరణ కోరగా అవి ఎలా వచ్చాయో మాకు తెలియదని ఎప్పటిలాగే కోటా వచ్చిందని ఆ బస్తాలన్నీ ఒక గదిలో దింపామని దొడ్డు బియ్యం విషయమై ఎం ఎల్ ఎస్ పాయింట్ కు మరియు ఉన్నతాధికారుల దృష్టికి సమాచారం ఇచ్చామని తెలిపారు



## బడిబాటను పకడ్బందీగా నిర్వహించాలి

నెల్లికుదురు,జూన్ 5 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే లక్ష ్యంగా ప్రభుత్వం నేటి నుంచి ఈనెల 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ మేరకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు బడిబాట కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు రోజువారిగా నూతనంగా చేరిన విద్యార్థుల సంఖ్యను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు బడిబాట కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులను అంగన్వాడీ కార్యకర్తలను ఆశా వర్కర్లను ప్రస్తుతం, మాజీ ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలని సూచించారు బడిబాట కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను ప్రతి పాఠశాల క్యాం స్కాన్ కెమెరా ద్వారా ఫోటోలను పంపించాలని తెలిపారు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బడిబాట డాక్యుమెంటేషన్ సిద్ధం చేయాలని అన్నారు సూక్ష ్మ ప్రణాళికను సిద్ధం చేసుకుని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు బడిబాట కార్యక్రమంలో ఏ పాఠశాల అయితే ఎక్కువ మంది విద్యార్థులను నమోదు చేపిస్తుందో వారికి సన్మానం ప్రశంసా పత్రం ఉంటుందని తెలిపారు బడిబాట కార్యక్రమంలో ప్రతిరోజు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగతాయి స్వప్న జీవన్ కుమార్, మండల కోఆర్డినేటర్ ఎం సుధాకర్ కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్ సి ఆర్ పి లు భాస్కర్ రావు వీరస్వామి బి కవిత జె కవిత ఐ ఆర్ పి పి యాకయ్య మెసెంజర్ ఆర్ యాకయ్య తదితరులున్నారు.

## తొర్రూరు వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

తొర్రూరు జూన్ 05 ప్రభాతవార్త



తొర్రూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునుకుంట్ల నర్సయ్య(బట్టి) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డిల ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డిల సహకారంతో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు బాధిత కుటుంబాన్ని అందించి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మాజీ సర్పంచులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,సీనియర్ నాయకులు ఎన్. ప్రవీణ్ రావు, డాక్టర్ పొనుగోటి సవేశ్వరరావు, మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మాజీ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జలకం శ్రీనివాస్, ముత్తినేని శ్రీనివాస్,గంజి దేవేందర్ రెడ్డి, అలువాల సోమయ్య,బసన బోయిన రాజేష్ యాదవ్,చిదిరాల రవి, కుమార్,అరుణ్ కుమార్, సోమ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

తొర్రూరు జూన్ 05 ప్రభాతవార్త

మానవ మనుగ డకు పర్యావరణాన్ని పరిరక్షి ంచాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉం దని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య తెలిపారు . ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్యాడ్మింటన్ అసోసియేషన్ తొరూరు ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవ ఎదుట అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ....ప్రతిఒక్కరూ పర్యావరణంపై అవగాహన పెంచేందుకు కృషి చేయాలన్నారు.ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. మొక్కలను నాటి వాటిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.పర్యావరణానికి ఇబ్బంది కలుగకుండా తమవంతుగా నీరు, విద్యుత్ పొదుపు చేయాలని, జ్యూట్ సంచులు వాడాలని సూచించారు. పర్యావరణాన్ని రక్షి ంచే విధంగా కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బ్యాట్ అధ్యక్షులు నట్టే శేఖర్, ప్రధాన కార్యదర్శి ఏ. అజయ్, కోశాధికారి ముత్తిలింగం, గౌరవ అధ్యక్షులు వెంకన్న, స్థానికులు దారం కుమారస్వామి, జనార్దన్, శివకుమార్, రవీందర్, కృపాకర్ రాజు, ఎస్కె దర్గా హుస్సేన్, కేదారి, స్వామి, వెంకన్న, రఘు, నరేష్, రంజాన్ అలిసేరి రవి ,తదితరులు పాల్గొన్నారు



## వర్షాకాలం వరదల సంసిద్ధతపై విద్యుత్ శాఖ సమీక్ష

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ములుగు జిల్లా విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్లతో రానున్న వర్షాకాలంలో వరదల సంసిద్ధతపై సమీక్ష కార్యక్రమాన్ని డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు ములుగు డివిజన్ ఆఫీసులో ఈరోజు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వరద ముంపు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాటు తదితర అంశాలపై విద్యుత్ అధికారులకు తగు సూచనలు చేశారు.తగినంత మెటీరియల్ అందుబాటులో ఉంచుకోవాలని విద్యుత్ లైన్లు విరిగిపడితే తొందరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పునరావస కేంద్రాలకు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉంచాలని ఆదేశాలు జారీచేశారు.



# ప్లాస్టిక్ వ్యర్థాల తొలిగింపు

*గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త*

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు



అటవీరేంజ్‌లోని గుంజేడు అటవీ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది ప్లాస్టిక్ వ్యర్థాలను స్వచ్ఛందంగా తొలిగించారు. గుంజేడు అటవీ ప్రాంతంలో ఉన్న ముసలమ్మతల్లి గుడి ప్రాంగణం, పరిసరాలతో పాటు ఆ ప్రాంత అడవుల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్తాచెదారాన్ని ఈ సందర్భంగా తొలిగించారు. పర్యావరణానికి ముప్పును కలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని మానివేయాలని కోరారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో గూడూరు ఎఫ్‌డిఓ చంద్రశేఖర్, ఎఫ్ఆర్ఓ సురేష్‌లతో పాటు రేంజ్ పరిధిలోని డిఆర్ఓలు, ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు, బేస్‌క్యాంపు సభ్యులు, ఇడిసి వాచర్లు, ఎనిమల్ ట్రాకర్లు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల సమస్యలే అధికం

*గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త*

మండలంలోని బొద్దుగొండ, అప్పరాజుపల్లి గ్రామాలలో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మండలంలో ఈనెల 3



నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సుల షెడ్యూలు గురువారం నాటితో మూడవ రోజుకు చేరుకుంది. ఈ రెండు గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో రైతుల నుండి తమ భూ సమస్యలకు సంబంధించి 421 ధరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ నాగభవాని తెలిపారు. ఇందులో అత్యధికంగా అసైన్డ్ భూములకు సంబంధించిన సమస్యల గురించే ఉన్నట్లు తెలిసింది. మొత్తం ధరఖాస్తుల్లో 216 ధరఖాస్తులు అసైన్డ్ భూ సమస్యల గురించే అందినట్లు తహసీల్దార్ తెలిపారు. గ్రామాల వారీగా చూస్తే బొద్దుగొండలో 173, అప్పరాజుపల్లిలో 248 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో డిటి కోమల, ఆర్ఐ భరతలతో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి క్లాస్‌మేట్స్ సాయం

*గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మడిపెద్ది మధు కుటుంబ సభ్యులను అతని చిన్ననాటి క్లాస్‌మేట్స్ బృందం బుధవారం పరామర్శించింది. గూడూరు హైస్కూల్‌లో మధుతో కలిసి 1998-99 విద్యాసంవత్సరంలో ఎస్ఎస్‌సి చదువుకున్న మిత్రులందరు కలిసి ఈ సందర్భంగా అతని కుటుంబ సభ్యులకు రూ.73వేలు ఆర్థికసాయమందించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరాల రాము, బుడిగె సతీష్, మందుల శ్రావణ్, దూడె నరేష్, ముంజాల పూర్ణచందర్, ఐనవోలు శ్రీధర్, సమ్మెట స్వామి, ఒస రమేష్, బత్తుల శ్రీనివాస్, మెల్మాపురి సతీష్, చీర వీరన్న, షేక్ బురాన్, పస్నూరి సంపత్ పాల్గొన్నారు.



# రాజకీయ కక్షతో కెసిఆర్‌కు నోటీసులు

*కేసముద్రం, జూన్ 5, ప్రభాతవార్త*

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాజకీయ కక్షతోనే మాజీ సిఎం కెసిఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇప్పించారని కెటిఆర్‌సేన జిల్లా అధ్యక్షుడు వాంకుడోతు తరుణ్‌నాయక్ ఆరోపించారు. ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజులు మాత్రమే కాదని, ఆ ప్రాజెక్టులో 21 పంప్‌హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్లు, 15వందల కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు 40 టిఎంసిలతో హైదరాబాద్‌కు శాశ్వత మంచినీటిని అందించేదన్నారు. కాంగ్రెస్ వారు కలలో కూడా అంత పెద్ద ప్రాజెక్టు కట్టలేకపోయేవారని అన్నారు. 40 లక్షల ఎకరాలకు సాగునీరందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ కేవలం కెసిఆర్‌ను బదనాం చేసేందుకే కమీషన్ వేసిందన్నారు.

# ఆ మృతదేహం ఇల్లందు వాసిది

*గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త*

మండలంలోని కొల్లాపురం శివారు గంగదేవితండా సమీపంలోని పాకాలవాగులో కనిపించిన మృతదేహం ఖమ్మం జిల్లా ఇల్లందుకు చెందిన సింగరేణి ఉద్యోగి దేశవత్ తిరుపతయ్య (53)దిగా గుర్తించినట్లు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 3న సాయంత్రం పాకాలవాగులో గుర్తుతెలియని మృతదేహాన్ని పోలీసులు కనుగొన్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి విస్తృత ప్రచారం జరగగా ఇల్లందుకు చెందిన తిరుపతయ్య కుటుంబ సభ్యులు బుధవారం గూడూరుకు చేరుకొని మృతదేహాన్ని చూసి గుర్తుపట్టారు. నెల రోజుల క్రితం ఇంటి నుండి బయటకొచ్చిన తిరుపతయ్య హన్మకొండ, నర్సంపేట ప్రాంతాల్లో తిరిగినట్లు సిసి టివి ఫుటేజీల ద్వారా గుర్తించామని, ఆ తర్వాత అతని జాడ తెలియకపోవడంతో గత నెల 19న నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసామని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపినట్లు తెలిసింది. కాగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

# కాంగ్రెస్ సభలను విజయవంతం చేయాలి

*కేసముద్రం, జూన్ 5, ప్రభాతవార్త*

మండలంలోని కల్వల గ్రామంలో ఈనెల 10, 11 తేదీల్లో నిర్వహించనున్న కాంగ్రెస్ భారీ బహిరంగ సభలను పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కోరారు. కల్వల గ్రామంలో ఆయన స్వగృహంలో గురువారం



నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సప్పిడిగుట్ట గ్రామపంచాయతి పరిధిలో నూతనంగా నిర్మించనున్న 132/33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ పేదలకు అండగా ఉంటుందని, త్వరలో ఇందిరమ్మ గృహ లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు పత్రాలు అందజేయనుందని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రావుల మురళి, పెరుమాండ్ల ఎల్లగౌడ్, గంట బాలకృష్ణారెడ్డి, గంట రామ్మోహన్‌రెడ్డి, కొమ్మాల జయిందర్‌రెడ్డి, పొడేటి దినేష్, ఒరుగంటి శ్రీను, వెంకన్న, ఆరిపెల్లి గుట్టయ్య, తరాల వీరేష్, ఉప్పలయ్య, భిక్షం, వెంకిరెడ్డి, గంగరాజు, యుగంధర్, చందు, యాకన్న పాల్గొన్నారు.

# ఉచిత మెంటర్‌షిప్ సేవలు

*కేసముద్రం, జూన్ 5, ప్రభాతవార్త*

జెఈఈ 2025లో అర్హత పొందిన విద్యార్థులకు విద్య దిశగా మార్గదర్శనం చేసే లక్ష్యంతో ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెంటర్‌షిప్, వెబ్ కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నట్లు ఆ సంస్థ ఫౌండర్ మోహన్ తెలిపారు. పూర్వ ఐఐటి, నిట్ విద్యార్థులతో ఉచిత కౌన్సిలింగ్, ఇండస్ట్రీ అనుభవజ్ఞులతో కెరీర్ గైడెన్స్ ఇప్పించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వెబ్ కౌన్సిలింగ్, కోర్సు ఎంపిక, జోసా ఆప్షన్ల ఎంపికపై పూర్తి సహాయం అందించడం జరుగుతుందన్నారు. తమ వాట్సాప్ నంబర్‌కు (7892782387) పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# పచ్చదనం కోసం విరివిగా మొక్కలు నాటాలి

## అటవీ అధికారి మంగిలాల్

*గంగారం జూన్ 5,ప్రభాతవార్త*

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గంగారం మండల




కేంద్రంలో అటవీశాఖ అధికారి మంగిలాల్ ఆధ్వర్యంలో, గురువారం అటవీశాఖ సిబ్బందితో అటవీశాఖ కార్యాలయం నుండి, ప్రధాన కూడలి వరకు, మొక్కలు నటుదాం పర్యవరాన్ని కపడుదాం,ప్లాస్టిక్ ను నిసేదిద్దాం. అనే నినాదం తో భారీ ర్యాలీ నిర్వహిస్తూ ప్లాస్టిక్ ను సేకరించారు, ఈ కార్యక్రమంలో డిఆర్వోలు,కారుణనాయక్,సతీష్,రామదాసు,వెంకన్న,ఎఫ్ ఎస్ ఓలు,బాల,రాములు,లక్ష్మణ్,ఎఫ్ బి ఓ లు,విష్ణు,సత్యం, రాంబాబు, పూలసింగ్,రమేష్,జ్యోతి, చంద్రకళ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణతో మానవ మనుగడ

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 5 ప్రభాతవార్త :*

"పర్యావరణ పరిరక్షణతో మానవ మనుగడ" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం, అవేన్యు ప్లాంటేషన్ అద్వర్యంలో విశ్వవిద్యాలయ కేహబ్ ప్రాంగణంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని,"వన మహోత్సవం" సందర్భంగా ఉదయం 10గంటలకు మొక్కలు నాటుతూ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, వాలంటీర్లతో మాట్లాడారు, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ కాంపస్ లో విరివిగా మొక్కలు నాటేందుకు సిద్దంగా ఉన్నామని, వన మహోత్సవంలో అందరి భాగస్వామ్యం అవసరమని అన్నారు, "విచ్చియా గ్రీన్ ఫాం", టర్మినేలియా", లగారోస్ట్రోమియా" మొక్కలు నాటినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ సుదర్శన్, కే. అనిత రెడ్డి, డీన్‌లు ఆచార్య టి. మనోహర్, ఆచార్య గాదె సమ్మయ్య, ఆచార్య జి.హనుమంతు, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ, కే.హబ్ డైరెక్టర్ ఆచార్య టి.సవిత జ్యోత్స్న, అడ్మిషన్ ల డైరెక్టర్ ఆచార్య సి.జే.శ్రీలత, అవేన్యు ప్లాంటేషన్ ఇంచార్జ్ డాక్టర్ పి. వెంకటయ్యతో పాటు బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, వాలంటీర్ పాల్గొన్నారు.



# భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామం రైతు వేదికలో గురువారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. భూ భారతి రెవిన్యూ సదస్సుకు హాజరైరైతులతో ముఖాముఖీ మాట్లాడారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ రైతులకు స్పష్టం చేశారు. ఇప్పటికే వెంకటాపూర్(రామప్ప) మండలంలో పైలెట్ ప్రాతిపదికన భూ భారతి రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మిగతా 09 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్ బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూ భారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత నమూనాలో ముద్రించిన ధరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ధరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత నమూనా పత్రంలో లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, తహశీల్దార్ విజయ భాస్కర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 5 ప్రభాతవార్త :*



ప్రపంచ పర్యావరణ దినోత్స వం సందర్భంగా మొక్కను నాటిన అదనపు కలెక్టర్ ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరిం చుకొని గురువారం స్టేషన్‌ఘన్పూర్‌లో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పర్యటించి మున్సిపల్ కార్యాలయంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పర్యావరణ హితం కోసం పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లి రోజు, వివిధ పండుగలు, శుభకార్యాలలో ఒక మొక్కను నాటడం అలవాటుగా పెట్టుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం సందర్శించి మున్సిపల్ కమీషనర్ తో కలిసి అధికారులు, సిబ్బందితో కార్యకలాపాలను సమీక్షించారు. విధులకు సకాలంలో హాజరుకావాలన్నారు. నిర్ణీత సమయంలో పన్నుల వసూళ్లు జరగాలన్నారు. నిరంతరం త్రాగునీటిని క్లోరినేషన్ చేస్తూ సరఫరా సజావుగా కొనసాగాలన్నారు. మురుగు కాలువలను శుభ్రపరవాలని, మురికివాడలలో ప్రాధాన్యత నిస్తూ పారిశుధ్యం మెరుగు పరుస్తూ బ్లీచింగ్ చేయించాలన్నారు. ఎల్లవేళలా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వీధి లైట్లు లేనిచోట ఏర్పాటు చేయాలన్నారు. ఫిర్యాదులు వస్తే రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. రిజిస్టర్‌ల నిర్వహణ చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ రవీందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోప్లాస్టిక్‌కు చెక్ పెట్టండి - పర్యావరణాన్ని కాపాడండి అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం" అనే నినాదం చేపట్టారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణం) ఆధ్వర్యంలో ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వచ్చే అనారోగ్య సమస్యపై అవగాహన కల్పించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పర్యావరణ ప్రాధాన్యత, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే అంశాలపై మరింత ఫోకస్ చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టం గురించి వివరించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను ఉపయోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరంస్వచ్ఛతపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, కెటిపిపి ఎస్ ఈ రామ ముత్యాలరావు, ఎస్బిఎం కన్సల్టెంట్స్ భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# వనమహోత్సవాన్ని విస్తృతంగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



వనమహోత్సవాన్ని విస్తృతంగా చేపట్టి నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్దేశించిన 30లక్షల 50వేల మొక్కలు నాటేందుకు వనమహోత్సవం లక్ష్యాలను అదేవిధంగా జలశక్తి అభియాన్, సీజనల్ వ్యాధులు వంటి పలుఅంశాలపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్‌కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఆయాశాఖల వారీగా లక్ష్యాలు రూపొందించుకొని రోజువారి నివేదిక అందించాలన్నారు. ముందుగా వనమహోత్సవంపై మాట్లాడుతూ అటవీశాఖలోను, అదేవిధంగా మున్సిపాలిటీలో కూడా మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు, హాస్టల్స్, స్కూల్స్, గ్రంథాలయాలు, ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రాలు పశువైద్య కేంద్రాలు ప్రభుత్వ భవనాలు, రైతు వేదికలు, అంగన్వాడి కేంద్రాలలో తప్పనిసరిగా మొక్కలను నాటింపచేయాలన్నారు. అలాగే పంచాయతీ రాజ్ రహదారులు రోడ్లు భవనాల శాఖ రహదారులు వెంట అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. అదేవిధంగా ఇంటింటికీ ఆరు మొక్కలు పంపిణీ చేపట్టాలని, ప్రతిమొక్క వివరాలు రిజిస్టర్లో నమోదయి ఉండాలన్నారు. బడిబాట నిర్వహించే గ్రామ సభలలో వనమహోత్సవం గా ఆవశ్యకత గురించి తెలియ చెప్పాలన్నారు. జాతీయ కుటుంబ లబ్ది పథకం పై గ్రామ సభలలో తెలియచెప్పాలని 18సంవత్సరాల నుండి 59 సంవత్సరంలలోపు చనిపోయిన వారి వివరాలు సేకరించాలన్నారు. సంపాదించే కుటుంబం పెద్దను కోల్పోతే ఆ కుటుంబం కష్టాల పాలు కాకూడదన్నది జాతీయ కుటుంబ లబ్ది పథకం యొక్క లక్ష్యం అన్నారు. నిధులు సమృద్ధిగా ఉన్నందున అర్హులైన పేదలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జలశక్తి అభియాన్ లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రతి ప్రభుత్వ సంస్థకు తప్పనిసరిగా వర్షపు నీరు ఇంకిపోజేసేందుకు సోక్ పిట్ నిర్మించాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం కొరకు కలెక్టర్ కార్యాలయంలో నమూనా ఇంకుడు గుంతలు నిర్మించి అవగాహన కలగజేయాలన్నారు. సీజనల్ వ్యాధుల పై మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి రాకూడదన్నారు. వర్షం కురిసిన మరుసటి రోజు నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. త్రాగునీటిని క్లోరినేషన్ చేయిస్తూ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. దోమలు ఎక్కువగా ఉన్న మురికివాడలలో ఫాగింగ్ చేయించాలని కలెక్టర్ సూచించారు జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రులకు వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహించాలని అత్యధికంగా రక్త నమూనాలు సేకరించి ఎటువంటి మరణాలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. జడ్పీ సీఈవో మాధురి షా, డిఆర్డిఎ పిడి వసంత, డిపిఒ స్వరూప, డిఎం అండ్ హెచ్ ఓ మల్లికార్జునరావు, వ్యవసాయశాఖ అధికారి రామారావు నాయక్, పశుసంవర్ధకశాఖ అధికారి రాధాకిషన్, ఉద్యానశాఖ అధికారి శ్రీధర్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, అటవీశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**- ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా**

*జనగామ, జూన్ 5 ప్రభాతవార్త:*

2025-26 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పథకంకింద 3, 5, 8వ తరగతులలో ప్రవేశాలకు గాను జిల్లాలోని గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 28సీట్లకు గాను 3వ తరగతికి 50శాతం, 5వ తరగతికి 25శాతం, 8వ తరగతికి 25శాతం చొప్పున కేటాయించబడునని, మొత్తం సీట్లలో 33శాతం బాలికలకు కేటాయించబడుతాయని తెలిపారు. అలాగే ఒక కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే ఈ స్కీం కింద అర్హులు అని, బాలికలకు ఈ నిబంధన వర్తించదని తెలియచేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1లక్షా 50వేలు, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల లోపు ఉండాలని అన్నారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 9నుంచి 13వ తేదీవరకు సాయంత్రం 5గంటల లోపు హన్మకొండలోని జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవలెనని తెలిపారు. దరఖాస్తు ఫారంతోపాటు కులము, ఆదాయం(1 ఏప్రిల్, 2025 తరువాత తీసుకున్నది), నివాసం, ప్రస్తుతం చదువుతున్న పాఠశాలనుంచి బోనఫైడ్ ధ్రువీకరణ పత్రాలతోపాటు ఆధార్‌కార్డు సమర్పించాలని తెలిపారు. కాగా, ఈ నెల 20న లాటరీ విధానంలో విద్యార్థులు ఎంపిక ఉంటుందని తెలియచేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**ఏఐఎఫ్ డి ఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్ సావిత్రి**

*జూన్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని హనుమకొండ ఇన్చార్జి డిఈఓ మధుసూదన్ కి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్ సావిత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 12వ తేదీన పాఠశాలలు పున: ప్రారంభం కాబోతున్న సందర్భంగా పాఠశాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని వారన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు, మంచినీటి వసతి, బెంచీలు, మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలను మరమ్మత్తు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపించకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అట్లాగే సకాలంలో యూనిఫార్మ్స్ పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందజేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ టీచింగ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజు, శశిధర్, అరుణ్, కార్తీక్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓరుగల్లులో భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ప్రాంతవర్క్ షాప్

*జూన్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

భారత్ వికాస్ పరిషత్ ప్రాంత వర్క్ షాప్ ఈనెల 8వ తేదీన (ఆదివారం) హనుమకొండ నయీమ్ నగర్ లోని వాగ్దేవి కళాశాల సెమినార్ హాల్ లో నిర్వహించనున్నట్లు బివిపి ఒరుగల్లు శాఖ అధ్యక్ష కార్యదర్శులు డా.డి.సుధీర్ కుమార్, కె.సత్యనారాయణలు తెలిపారు. బివిపి ఒరుగల్లు శాఖ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం రాత్రి హంటర్ రోడ్ లోని భారత్ వికాస్ పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో వారు



మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 బివిపి శాఖల నుండి సుమారు 100 మందికి పైగా ఈ వర్క్ షాప్ కు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బివిపి రాష్ట్ర బాధ్యులు నాగ శేఖర్ గుప్తా,శివరామకృష్ణ తో పాటు రీజనల్ బాధ్యులు పాల్గొని భారత్ వికాస్ పరిషత్ ఆశయాలు,లక్ష్యాలను వివరించి,అవగాహన కల్పిస్తారన్నారు. బివిపి చరిత్రలోనే మొదటిసారి వర్క్ షాప్ వరంగల్ లో నిర్వహించటంపట్ల బివిపి బాధ్యులు చంచల్ అగర్వాల్, సి.హెచ్.సంజీవ వివేకానంద ప్రసాద్, సంతోష్ రెడ్డి రామానుజ స్వామి, ప్రవీణ్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పరకాల ముఖచిత్రం పై.... శిథిల డ్రైనేజీ గాయాలు ! !!

**పూడుకుపోయి ఏండ్లు...**

**వాటికి లేదు మరమ్మతు**

*( పరకాల ప్రభాత వార్త)*

పరకాల పురపాలక సంఘం పరిధిలోని పట్టణంలోని శిథిల డ్రైనేజీల గాయాలు ప్రజలను అవస్థల పాలు చేస్తున్నాయి. పరకాల పట్టణముఖ చిత్రంపై గాయాలు కలిగిస్తున్నాయి. పరకాల గ్రామపంచాయతీ స్థాయిలో నల్లాలు ఏర్పాటు అనంతరం నిర్మించిన సైడు కాల్వలు అవి. ఆనాటి ఆ డ్రైనేజీలు శిథిలమై కొన్ని కూలిపోయాయి. మరికొన్ని పూడుకుపోవడంతో చూస్తే ప్రస్తుత పురపాలకుల పారిశుధ్యం తీరును సాక్షాత్కరిస్తోందని పట్టణ ప్రజలు ఛీదరించుకుంటున్నారు. అసలే వర్షాకాలం, సీజనల్ వ్యాధులు చుట్టుముట్టి మనుషులను మట్టి కరిపించే కాలమిదని పలువురు అంటున్నారు. దీనికి తోడు దేశంలో మరోమారు కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణం ఇది. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ కరోనా బారిన పడకుండా ఉండాలని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. అయినా పరకాలలో మాత్రం గుంతల మాయంగా మారిన డ్రైనేజీలలోనే మురికి నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతున్నా దోమలు రాజ్యమేలుతున్నా పురపాలకులకు మాత్రం మెలుకువ రావడం లేదని జనం తీవ్రంగా విమర్శిస్తున్నారు. పట్టణంలోని రహదారులన్నింటిలోనూ ఇరువైపుల డ్రైనేజీలు కూలిపోయి,పూడుకుపోయిన దృశ్యాలే దర్శనమిస్తుంటాయి. పురపాలక సంఘంగా ఆవిర్భవించి ఎదిగిన పరకాలలో తొలుత డ్రైనేజీ వ్యవస్థకు ప్రాధాన్యతనివ్వాల్సి ఉండగా ఇప్పటివరకు సైడ్ కాల్వల ఊసే లేదని పురజనులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాలలో కొత్తగా వేసిన సిసి రోడ్లలో సైడ్ కాల్వలు నిర్మాణమే లేదని ప్రజలు చెబుతున్నారు. పట్టణంలో ఏ వీధి, ఏ కాలనీ చూసినా వర్షపు నీటి బురద గుంటలే దర్శనమిస్తూ స్వాగతిస్తుండడం పరకాల సుందరీకరణకు ప్రతిరూపంగా సాక్షాత్కరిస్తాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, పురపాలకులు డ్రైనేజీల నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకత తప్పనిసరి అని పలువురు అంటున్నారు.



## జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-- 170 మందికి హైదరాబాద్‌లో శస్త్రచికిత్సలు**

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:*

జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ల రెండో విడత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. హుజురాబాద్ మండలంలోని సింగాపూర్, తుమ్మనపల్లి, కాట్రపల్లి, కందుగుల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 800 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 175 మందికి కంటి చికిత్స అవసరమని గుర్తించారు. వీరిలో కంటి శుక్లాలు, చిన్నచిన్న కురుపులు, గడ్డలు ఉన్న 170 మందిని ఎంపిక చేసి వారిని శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్‌కు తరలించారు. జయన్న ఫౌండేషన్ వ్యవసాయక అధ్యక్షుడు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు జరిగాయి. ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రోగులను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమాన్ని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుడిపాటి సరిత వాహనం ముందు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.... జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడమే కాకుండా, రోగులకు భోజన సదుపాయం కూడా కల్పిస్తామని తెలియజేశారు. త్వరలోనే హుజురాబాద్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఉచిత కంటి శిబిరాలు నిర్వహించి ప్రజలకు కంటిచూపు ప్రసాదించే కార్యక్రమాన్ని చేపడతామని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఇలాంటి ఉచిత కంటి శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ చీకటి బతుకుల్లో వెలుగు నింపుకోవాలని జయపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. కాగా మొదటి వైద్య శిబిరంలో భాగంగా 3,000 మందికి పరీక్షలు నిర్వహించి, 500 మందికి పైగా ఆపరేషన్లు చేశామని, మిగతా వారికి కంటికి సంబంధించిన చుక్కల మందు పంపిణీ చేశామని జయపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత కంటి పరీక్షల పట్ల గ్రామ ప్రజలు జయన్న ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు.




## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరం!!

**ఇచ్చిన హామీలు గాలికి!!**

**మాయమాటలతో పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్!!**

**మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి**

*పరకాల జూన్ 5 (ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కాలం గడిచినా కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మిగిలిపోయాయని రాష్ట్రంలో ఇంత తక్కువ కాలంలో ప్రభుత్వం పైన వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపైన మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపితంగా పేరు పొందిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించినప్పుడు ప్రజలు ఎక్కడ కూడా వ్యతిరేకత చూపించలేదని ఎక్కడ చూసినా అభివృద్ధి చూపించాడని ఆయన పేర్కొన్నారు. కేవలం కాంగ్రెస్‌ప్రభుత్వం అధికార దాహం కోసం గతంలో అనేక పార్టీల పనిచేసి ఉచిత పథకాలను ప్రజలకు ఊరిస్తూ ఉచిత ఆరు గ్యారంటీ పథకాలతో పాటు 420 హామీలు ఇప్పటికీ అమలు చేయలేదని ఆయన విమర్శించారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని రైతు భరోసా పథకంగా మార్పు చేస్తూ ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 7500 ఎక్కడ చేశారో చెప్పాలనిమాఫీ చేయలేదని ఏ పథకం చూసిన అమలుకు నోచుకోలేదని అన్నారు. ఒకటి కాదు రెండు కాదు కొన్ని వందల హామీలు గత ఎన్నికల్లో అధికార దాహం కోసం తెలంగాణ ప్రజలను వంచించి మెడలు వంచి మోసం చేసిన



ఘనకార్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. ఈ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పరిస్థితి ఉందని అందుకే భయపడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేకపోతున్నారని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో, గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తూ రైతులకు మద్దతు ధర ధాన్యం కొనుగోలు కేంద్రాలు వరి ధాన్యం బోకస్ గా మారిందని విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వచ్చి మోసం జరుగుతుందని ఈ విషయం బిఆర్ఎస్ పార్టీ పదేపదే ఆరోపణ చేసిన కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని రైతులు కూడా ఈ ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకతను చూపిస్తున్నారని రాబోయే రోజుల్లో ఈ పార్టీకి శంకరగిరి మాన్యాలు తప్పవని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ నిరంతరం రాష్ట్ర ప్రజల కోసం రైతాంగం కోసం పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజలు ఇప్పటికైనా గుర్తుపెట్టుకుని ఈ ప్రభుత్వాన్ని తొందరగా ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

**-- కళాశాల ప్రిన్సిపాల్ డా. రమేష్**

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

ప్రకృతి, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ అన్నారు. కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ప్రకృతి పర్యావరణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచ ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరాన్ని " ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ " సంవత్సరంగా నిర్ణయించారని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలన్నారు. ప్రకృతి పర్యావరణం పైనే మానవ మనుగడ నెలకొందన్నారు. పర్యావరణ సమతుల్యం లోపిస్తుండడం వల్ల ప్రకృతి వైపరిత్యాలు సంభవిస్తున్నాయని, పర్యావరణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. ఓదెలు కుమార్, సైన్స్ విభాగాల అధ్యాపకులు డా. కె. గణేష్, సి. రాజ్ కుమార్, వి. కిరణ్ కుమార్, మమత, సాయికుమార్, అరుణ్, రాజ్, రమేష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.